జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

# స్టేట్ రౌండప్

STATE ROUNDUP

ఆదివారం | 22 | జూన్ | 2025 | పేజీలు: 15




## ప్రతి ఒకరు ఆరోగ్యంగా జీవించాలంటే యోగాను ప్రతిరోజు ఆచరించాలి

### యోగా ద్వారా మనసుకు శరీరానికి ప్రశాంతత లభిస్తుంది

### మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్

**కూకట్ పల్లి, జూన్ 21 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి స్వచ్ఛ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో శనివారం ఎన్ కేఎన్ఆర్ గార్డెన్స్‌లో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యోగాసనాలు నిర్వహించబడిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని యోగాభ్యాసంలో భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ,"యోగ మన భారతీయ సంప్రదాయానికి చిరునామా. ఆరోగ్యంగా జీవించాలంటే ప్రతి ఒక్కరూ యోగాన్ని తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి. యోగ ద్వార శరీరానికి చురుకుదనం, మనస్సుకు ప్రశాంతత కలుగుతుంది. యువత, పెద్దలు అందరూ యోగానికి ప్రాధాన్యత ఇవ్వాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు , కార్యకర్తలు, యువ మోర్చా నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు, పలు కాలనీ అసోసియేషన్ సభ్యులు, పత్రికా విలేకరులు తదితరులు పాల్గొన్నారు.



## యోగా అనేది ఒక జీవన విధానం

### నిత్యం ఆచరిస్తే ఒత్తిడి ఆందోళన తగ్గి మానసిక ప్రశాంతత చేకూరుతుంది





**వికారాబాద్‌లో జరిగిన యోగాడేలో పాల్గొన్న శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**

*వికారాబాద్ ప్రతినిధి, జూన్ 21(ప్రజా జ్యోతి):* యోగా అనేది శారీరక వ్యాయామమే కాదు, ఒక జీవన విధానం అని తెలంగాణా రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్లో జరిగిన యోగా డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు, విద్యార్థులతో పాల్గొని రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ఆసనాలు వేశారు. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ..యోగా వల్ల కలిగే ..మిగతా 2లో

యోగా అనేది శారీరక వ్యాయామమే కాదు, ఒక జీవన విధానమని నేను రోజు యోగా చేస్తానని తెలిపారు.యోగాను నిత్యం సాధన చేయడం ద్వారా మనిషిలో ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మానసికంగా ప్రశాంతంగా ఉండవచ్చని శారీరకంగా కూడా ఆరోగ్యంగా ఉంటారని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. ఇటీవల కాలంలో యోగా పట్ల ప్రజలలో ఆసక్తి బాగా పెరిగిందని ఎక్కువ మంది యోగాను చేస్తున్నారని పేర్కొన్నారు.

## మహంకాళి జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలి

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ జూన్21 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి జాతరకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జాయినీ మహంకాళి ఆలయ పరిసరాలలో ..మిగతా 2లో

## గుట్టల భూమిని సాగులోకి తీసుకువస్తాం

### రాస్నం గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అసైన్డ్ భూముల రైతులకు మంజూరైన బోర్ డ్రిల్లింగ్‌ను ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**యాలాల్(జూన్ 21) ప్రజా జ్యోతి:** మండలంలోని రాస్నం గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అసైన్డ్ భూములు సాగు చేసే 12 యూనిట్ లు లబ్దిపొందే కుటుంబాలు 35 రైతులకు మంజూరైన బోర్ డ్రిల్లింగ్ ను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా ..మిగతా 2లో

## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

### మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు అందజేసిన ఎమ్మెల్యే రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్



**చేవెళ్ల జూన్ 21(ప్రజా జ్యోతి):** మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో కెజీఆర్ గార్డెన్ లో శనివారం "ఇందిరమ్మ మహిళా శక్తి" రేవంత్ అన్న భరోసా పథకం కింద మైనార్టీ మహిళాలకు ఉచితంగా 200 మంది లబ్ధిదారులకు కుట్టు మిషన్స్ అందజేశారు. క్రిస్టియన్ మైనార్టీ 5మంది మహిళా లబ్ధిదారులకు రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ..మిగతా 2లో

## గుట్టల భూమిని సాగులోకి తీసుకువస్తాం



**మొదటి పేజీ తరువాయి...**

ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రం గ్రామంలో చేయడం సంతోషకరం రాష్ట్రం గ్రామం పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్నాం. గ్రామంలో అసైన్డ్ భూమి 111 ఎకరాలు ఉంది.గ్రామంలో మొత్తం 12 యూనిట్స్, లబ్ధిపొందే కుటుంబాలు 35. సాగునీరు అందే భూమి 69.27 ఎకరాలు. బోర్ డ్రిల్లింగ్ ఖర్చు రూ.9,57,238/- విద్యుత్,మోటర్ అదనపు ఖర్చు సీఎం రేవంత్ రెడ్డితో కలిసి అసెంబ్లీలో చెప్పాం.

ఎస్సీలకు అసైన్డ్ భూములు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. వారిని ఆదుకుని ప్రభుత్వం నుండి బోర్లు వేసి, మోటార్, ట్రాన్స్ఫార్మర్ అందిస్తే వారు మంచిగా పంటలు పండిస్తారని చెప్పాం.గుట్టల భూమిని సాగులోకి తీసుకురావాలని ఈ కార్యక్రమం చేస్తున్నాం.

గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ వారితో సర్వే చేయించి,బోర్లు వేస్తున్నాం.గ్రామాల్లో చిన్న చిన్న విషయాలకు పంతాలకు పోకుండా,అభివృద్ధి చేసుకోండి.గ్రామంలో ఇళ్లులేని వారు ఎవరున్నారో రేపటి నుండే సర్వే చేసి లిస్ట్ పంపాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించిన ఎమ్మెల్యే. గ్రామంలో పార్టీలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం.రైతులకు వర్షాకాల పంటలకు రైతు భరోసా అందిస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారులు, మండల అధికారులు, మండల నాయకులు,గ్రామ నాయకులు, ప్రజలు ఉన్నారు..

## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం



**మొదటి పేజీ తరువాయి...**

మొహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్ తో కలిసి స్థానిక చేవెళ్ల శాసనసభ్యులు కాలె యాదయ్య కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశానికి మహిళలు ఆదర్శమన్నారు. వారిలోని పట్టుదల నైపుణ్యాన్ని అంచనా వేయలేనిదని చెప్పారు. మహిళలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తికి చేయూతనిచ్చే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, మొయినాబాద్ మాజీ జెడ్పిటిసి కాలె శ్రీకాంత్, చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతీ కృష్ణా రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, కావలి చంద్రశేఖర్ గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, షాబాద్ దర్శన్, మాజీ సర్పంచ్ ఎం.డి. జహంగీర్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, నరేందర్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు షాన్ పాషా, మాణిక్యం, మహమ్మద్ ఖాదిర్, సాయికిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా అనేది ఒక జీవన విధానం

**మొదటి పేజీ తరువాయి...**




శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, ఆరోగ్య ప్రయోజనాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని ఆచరించాలన్నారు. యోగా అనేది శారీరక వ్యాయామమే కాదు, ఒక జీవన విధానమని నేను రోజు యోగా చేస్తానని తెలిపారు.యోగాను నిత్యం సాధన చేయడం ద్వారా మనిషిలో ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మానసికంగా ప్రశాంతంగా ఉండవచ్చని శారీరకంగా కూడా ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో యోగా పట్ల ప్రజలలో ఆసక్తి బాగా పెరిగిందని ఎక్కువ మంది యోగాను చేస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశంలో 2500 సంవత్సరాల క్రితం పతంజలి మహర్షి ద్వారా యోగ వెలుగులోకి వచ్చిందని ఆయన అన్నారు. ఐక్యరాజ్యసమితి యోగా ప్రాముఖ్యాన్ని గుర్తించి ప్రతి సంవత్సరం జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందని పేర్కొన్నారు. యోగాను అన్ని వయసుల వారు చేయవచ్చని, స్వంతంగా కంటే గురువుల మార్గదర్శకంలో చేస్తే ఎక్కువ ఫలితాలు ఉంటాయని ఆయన అన్నారు. యోగాను మీ దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకున్నట్లయితే సంపూర్ణ ఆరోగ్యంగా, మానసికంగా ప్రశాంతంగా జీవిస్తారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగాఅంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రజలందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, డి ఎస్ పి శ్రీనివాస్, యువజన క్రీడల అభివృద్ధి అధికారి ఇంచార్జి) మహమ్మద్ అబ్దుల్ సత్తార్, ఎల్ డి ఎం యాదగిరి ,అయుష్ సునీత , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహంకాళి జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**



పర్యటించారు. కాలినడకన తిరుగుతూ ఆలయ పరిసరాలను పరిశీలించారు. స్థానికుల ద్వారా పలు సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముందుగా ఆలయం వద్ద పండితులు స్వాగతం పలికి ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే తెలంగాణ ప్రభుత్వం బోనాల ఉత్సవాలకు రాష్ట్ర పండుగగా ప్రకటించిందని చెప్పారు. ఆషాఢ మాసంలో నిర్వహించే బోనాలు అంటేనే గోల్కొండ, సికింద్రాబాద్, ఓల్డ్ సిటీ ప్రాంతాలలో ఎంతో సందడి నెలకొంటుందని అన్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం నిర్వహించే మహంకాళి అమ్మవారి జాతరకు లక్షలాది మంది భక్తులు వస్తారని అన్నారు. తెల్లవారు జామున 3 గంటల నుండే అమ్మవారికి బోనాలు సమర్పిస్తారని అన్నారు. ఒక్క హైదరాబాద్ నగరం నుండే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కూడా భక్తులు వస్తారని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఏర్పాట్లు చేయాలని చెప్పారు. దర్శనం కోసం క్యూ లైన్ లలో వచ్చే భక్తులు తోపులాటకు గురికాకుండా పటిష్టమైన భారికేడ్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని, వాటర్ ప్యాకెట్ ల పంపిణీకి అదనపు సిబ్బందిని నియమించాలని అన్నారు. శాంతిభద్రతల పర్యవేక్షణ కోసం అదనపు పోలీసు సిబ్బంది తో పాటు, షీ టీమ్ లు, మఫ్టీ పోలీసులను నియమించాలని, కెమెరాల ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలయ పరిసరాలలో రోడ్ల మరమ్మతులు, మరుగు దొడ్ల ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని అన్నారు. జోగినీలు, శివ సత్తులకు అమ్మవారి దర్శనం కోసం ప్రత్యేక సమయం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశం తో కె సి ఆర్ నాయకత్వం లోని తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ శాఖ పరిధి లోని ఆలయాలతో పాటు ప్రయివేట్ దేవాలయాలకు కూడా ఆర్ధిక సహాయం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. మహంకాళి ఆలయానికి ప్రతి సంవత్సరం బోనాల నిర్వహణ కోసం 10 లక్షల రూపాయలు చొప్పున మంజూరు చేసినట్లు వివరించారు. భక్తులకు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న దక్కన్ మానవ సేవాసమితి, ఆర్య సమాజ్ తదితర స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు, వ్యాపారుల సహకారంతో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి సి దాకు నాయక్, ఈ ఈ సుబ్రహ్మణ్యం, ఆర్ అండ్ బి ఈ ఈ రవీంద్ర మోహన్, సికింద్రాబాద్ తహసీల్దార్ పాండు నాయక్, వాటర్ వర్క్స్ జి ఎం వినోద్, ఎలెక్ట్రికల్ ఏ డి దుర్గాప్రసాద్, మహంకాళి సి ఐ పరశురాం, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కిషోర్, విజయ్ చారి, పబ్బా ప్రకాష్, సంజయ్, మహేష్ యాదవ్, మహేందర్, కోటేశ్వర్ గౌడ్, సతీష్, సత్యనారాయణ, దక్కన్ మానవ సేవ సమితి సభ్యులు తదితరులు ఉన్నారు.

# యోగాసనాలతో రోగాలు దూరం

### విద్యార్థులకు యోగ పద్ధతులను వివరిస్తున్న ఉపాధ్యాయుడు వినోద్



**తాండూర్ జూన్ 21 ప్రజా జ్యోతి:-** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామములోని ప్రాథమిక పాఠశాలలో స్థానిక ప్ర,ఉ ఉపాధ్యాయుడు పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు జొన్నల వినోద్ విద్యార్థులకు యోగాసనాలు చేస్తూ అందరిని ఆశ్చర్యపరిచారు. యోగ చేయడంతో శరీరంలోని అనేక అవయవాల కదలికలు (ఆసనాలు) చేయడంతో దీర్ఘకాలిక రోగాలు సైతం నయమవుతాయని చెప్పారు. శ్వాస అనేది ఓ ప్రక్రియ మాత్రమే అనుకుంటారు. కానీ నిజానికి మానవుని యొక్క అనంతమైన మేధాశక్తి , ఆత్మశక్తిల కలయిక. విజ్ఞానశాస్త్ర ప్రకారము యోగా అంటేపరిపూర్ణ జీవనసార విధానము అని విద్యార్థులకు వివరించారు. యోగ చేయడంతో (తత్వశాస్త్రము ) ప్రకారం అనేక ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు.

యోగా అనేది మనిషిలో ఆరోగ్య కరమైన శక్తిని పుంజుకునే ఆనందకరమైన అనుభూతిని ఇస్తుందన్నారు. ఇది సులభమైన మరియు కష్టతరమైన శ్వాసప్రక్రియతో కూడుకున్నటువంటి ప్రక్రియ. దీనిద్వారా శారీరక , మానసిక సమతౌల్యం ఏర్పడుతుందన్నారు. నిత్యం యోగాసనాలు చేయడంతో అనేక ప్రయోజనాలు



ఉన్నాయని విద్యార్థులకు వివరించారు. శ్వాసప్రక్రియ , యోగాకి సంబంధించిన జ్ఞానము , ఇంకా ధ్యానము పొందు పరిచబడి ఉంటాయన్నారు. ఇది నేర్చుకునే విద్యార్థులు తమను తాముగా ఇంటి వద్దనే చేసుకోవచ్చని సులభతరమైన యోగాసనాలను స్వయంగా చేసి చూపించారు. ఇది రోజు సాధన చేసుకునేవారికీ అన్నిరకముల వయసుల వారికి కూడ ఉపయోగ పడుతుందని వివరించారు. దీర్ఘకాలికమైన అనారోగ్యాల నుండి బయట భయపడడం ఇంకొందరికి ఆదర్శంగా నిలువచ్చని చెప్పారు. యోగాసనాలు శరీరానికి ధృడత్వాన్ని,శక్తిని ఇస్తాయని అందుకే పెద్దవారైన, చిన్నవారైన, ధృడంగా ఉన్నవారైన సరే ఆసనాలు చేయడం కోసం ఏమాత్రం జడియకూడదని చెప్పారు. నేటి నుండి ఒక దివ్య చర్యగా మార్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శారదా, శ్వేతా, వజ్రమాల, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నాగమ్మ,విద్యార్థులు ఉన్నారు.

# యోగాతో ప్రశాంతత

### సిరిగిరి పేట్ పాటశాలలో యోగ సనాలు చేస్తున్న విద్యార్థులు



**తాండూర్ జూన్ 21ప్రజా జ్యోతి :-** ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూర్ మండలం సిరిగిరిపేట ప్రాథమికోన్నత పాఠశాలలో యోగా డే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్ర,పా మధుసూదన్ రెడ్డి, సమక్షంలో విద్యార్థులచే యోగాసనాలు చేయించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆంగ్ల పదములోని యోగ వైఓజిఏ అనే ఆంగ్లం అక్షరంతో విద్యార్థులు ఆకృతిని చేసి యోగ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయుడు పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి పి పురుషోత్తం రెడ్డి, సోమనాథ్, బాల్ రాజ్, భాను ప్రకాష్, ముజిబ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, స్థానిక అంగన్వాడీ టీచర్ స్వరూప విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం



**కుల్కచర్ల మండలం ప్రజా జ్యోతి జూన్ 21** కుల్కచర్ల మండల కేంద్రం లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు యోగ గురువు పతంజలి రమేష్ బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఘనపురం వెంకటయ్య బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ దిశా కమిటీ మెంబర్ జానకీ రాం బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ బీజేపీ నాయకులు బిచ్చయ్య కాటన్ పల్లి ప్రవీణ్ శేఖర్ గాదె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

# కేసారం ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం.

**మోమిన్ పేట్. జూన్ 21 (ప్రజా జ్యోతి )** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మోమిన్ పేట మండలంలోని కేసారం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేను ప్రతిరోజు యోగ చేయడం వలననే నా శరీరం మనసు ఆరోగ్యంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు నేటి సమాజంలో యువత ప్రతిరోజు యోగా చేయడంతో పాటు అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా మనస్సు శ్వాసపై నియంత్రణ కలిగించే గొప్ప శాస్త్రం అన్నారు యోగను ప్రతిరోజు ఆచరించడం వల్ల ఏకాగ్రత విశ్వాసం పెరిగి ఒత్తిడి ఆందోళన తగ్గుతుందని ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా ఉపయోగపడుతుందని చిన్న పెద్ద తేడా లేకుండా



అందరూ యోగ సాధన చేస్తూ ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని పిలుపునిచ్చారు భవిష్యత్తులో ప్రజల ప్రజల్లో యోగ పై అవగాహన కల్పించడానికి అనేక కార్యక్రమాలు అధికారులు చేపట్టాలని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన

# జీవన్గి మంతటి నారాయణపూర్ రోడ్డును సందర్శించిన డి ఈ కృష్ణ



**బషీరాబాద్ జూన్ 21 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం జీవన్గి, మంతటి, నారాయణపూర్ రోడ్డును శనివారం రోజు తాండూర్ డిఈ కృష్ణ, ఏఈ యశ్వంత్, సందర్శించడం జరిగింది. బీటీ రోడ్డుకు నిధులు మంజూరు అయ్యాయి రోడ్డు కొలతలు తీసుకోవడం జరిగింది బీటీ రోడ్డుకు సంబంధించిన పనులు వెంటనే ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, ఏఎంసి డైరెక్టర్ హేందర్ రెడ్డి, హనుమంతు, శంకర్ రెడ్డి, నర్సింలు బాలకృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**కొడంగల్ జూన్ 21 ప్రజా జ్యోతి న్యూస్ :** యోగా అనేది శారీరక దృఢత్వానికి, మానసిక ఒత్తిడిని తగ్గించడానికి చాలా తోడ్పడుతుందన్ని ఎంపీడీవో ఉషశ్రీ, ఏపీవో రాములు లు అన్నారు, కోడంగల్ మండలంలోని అప్పాయి పల్లి లోని రామస్వామి చెరువు దగ్గర ఉపాధి హామీ కూలీలతో





కలిసి యోగా దినోత్సవం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక ఉల్లాసం, ధీర కాలిక రోగాల బారిన పడకుండా ప్రతిరోజు యోగా చేసుకోవాలని ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు, యోగా అనేది శారీరక దృఢత్వానికి, మానసిక ఒత్తిడిని తగ్గించడానికి చాలా తోడ్పడుతుందన్నారు.యోగా ఆరోగ్యంగా ఉండడానికి మంచి ఔషధంలా ఉపయోగపడుతుందని



అన్నారు, ప్రతి ఒక్కరు ప్రతి రోజు యోగా చేయాలని సూచించారు, ప్రతిరోజు ఉదయం యోగా చేయడం ద్వారా ఎంతో ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లావణ్య రేఖ. టెక్నికల్ అసిస్టెంట్ రాజు. ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుకి పరామర్శ

### సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్



బషీరాబాద్ జూన్ 21 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలం మంతటి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జగన్నాథ రెడ్డి అనారోగ్యానికి గురి కావడంతో వారి ఇంటికి వెళ్లి బాగోగులు తెలుసుకొని పరామర్శించిన సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ఏఎంసి వైస్ చైర్మన్ చందర్ నాయక్, ఏఎంసి డైరెక్టర్ వడ్డే హనుమంతు, మహేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, కాసింపూర్ నర్సింలు,మల్కన్ గిరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రియల్ చీర్స్'ను ప్రారంభించిన డాబర్ ఫుడ్స్




హైదరాబాద్, జూన్ 21 (ప్రజా జ్యోతి) : డాబర్ ఇండియా లిమిటెడ్ కు చెందిన భారత దేశపు అత్యంత ప్రజాదరణ పొందిన ప్యాకేజ్డ్ ఫ్రూట్ జ్యూస్ బ్రాండ్ రియల్, తన తాజా ఆఫర్ 'రియల్ చీర్స్'ను ప్రారంభించడం ద్వారా తన రియల్ పోర్ట్‌ఫోలియోను విస్తరించనున్నట్లు డాబర్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ మయాంక్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాబర్ ఇండియా లిమిటెడ్ ఫుడ్స్ మార్కెటింగ్ జీఎం.మోనిషా ప్రషేర్ మాట్లాడుతూ రియల్ చీర్స్ శ్రేణిలో నాలుగు ఉత్తేజకరమైన రకాలు జాముంటిని, గ్రీన్ ఆపిల్ మోజిటో, టానిక్ వాటర్, అల్లం ఆలే ఉన్నాయని తెలిపారు.

## తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారి కొత్తపల్లి జయశంకర్

### బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి




బాలానగర్, జూన్ 21 (ప్రజా జ్యోతి) :సొంత కుటుంబాన్ని నిర్మించుకోకుండా తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారి కొత్తపల్లి జయశంకర్ సార్ అని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు.ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 14.వ వర్ధంతి సందర్భంగా శనివారం బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి కార్యాలయం వద్ద ప్రొఫెస్సర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన సేవలు మరువలేని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్

### ఉద్యమపాఠాలు నేర్పిన మహోపాధ్యాయుడు, జీవితమంతా తెలంగాణ కోసమే బతికిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్

### ఆచార్య జయశంకర్ చూపిన మార్గం, ఉద్యమ పాఠాలు, చైతన్యం యావత్తు తెలంగాణ సమాజం గుండెల్లో చిరస్మరణీయం

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి, జూన్ 21 (ప్రజా జ్యోతి) : స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, తెలంగాణ సిద్ధాంత కర్త, స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా మూసాపేట్ లోని ఆంజనేయ నగర్ చౌరస్తాలో బీసీ వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు భాశెట్టి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం హాజరై జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ చీకట్లు కమ్మిన తెలంగాణాలో ప్రత్యేక ఉద్యమాన్ని ప్రజ్వలింప చేసిన జ్వాల. ఆసమానతల సమాఖ్య రాష్టం నుంచి తెలంగాణకు న్యాయం కోసం కొట్లాడిన గొంతు. ఐదు దశాబ్దాలుగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మార్గ దర్శనం చేసిన ధ్రువతార. సొంత కుటుంబాన్ని నిర్మించుకోకుండా తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారి అని అన్నారు. తెలంగాణ కోసం రాజకీయ పక్రియ అనివార్యమని ప్రగాడంగా విశ్వసించారు. కానీ దాని ద్వారానే ప్రత్యేక తెలంగాణ సాధ్యం కాదని జీవితమంతా బోధించారు. తెలంగాణ భావజాలాన్ని విస్తృతంగా వ్యాప్తి చేసారు. ' మా వనరులు మాకున్నాయి. మా వనరులపై మాకు అధికారం కావాలి. యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలి. మా తెలంగాణ మాగ్గావాలి ' అంటూ పోరాటం, అవగాహనా, రాజకీయ పక్రియ, ఈ మూడు ఏకకాలంలో జరగాలని, ఆ దిశగా నిత్యం తెలంగాణ ప్రజల్లో చైతన్య దివిటీని వెలిగించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, తెలంగాణ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ తూము వినయ్ కుమార్, టీపీసీసీ లేబర్ సెల్ నాయకులు సప్పిడి భాస్కర్, బిసి ఐక్యవేదిక నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ యోగాడే ఉత్సాహంగా జరుపుకున్న శ్రీ త్రివేణి స్కూల్




శ్రీ త్రివేణి స్కూల్‌లో జూన్ 21, 2025న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని భక్తితో, ఉత్సాహంతో నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగాను ఆచరణలో పెట్టే ప్రాముఖ్యతను పిల్లలకు అవగాహన కలిగించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.విభిన్న తరగతుల విద్యార్థులు ఈ యోగా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. అనుభవజ్ఞులైన ఇన్‌స్ట్రక్టర్ల మార్గదర్శనంలో విద్యార్థులు వివిధ ఆసనాలు, శ్వాసాపాయాసాలు నిర్వహించారు. కార్యక్రమం ప్రార్థనతో ప్రారంభమై, వార్మప్ వ్యాయామాలు, సూర్య నమస్కారాలు మరియు మౌలిక ఆసనాలతో కొనసాగింది.

శ్రీ త్రివేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ మరియు కరస్పాండెంట్ శ్రీ కె.గోవర్ధన్ రెడ్డి ఈ సందర్భాన్ని ఉద్దేశించి మాట్లాడారు. యోగా వల్ల విద్యార్థుల్లో ఒత్తిడిని తట్టుకునే శక్తి, ఏకాగ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి ఎలా సాధ్యమవుతుందో వివరించారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి యోగా చేశారు.కార్యక్రమం చివరలో రోజువారీ జీవనంలో యోగాను భాగంగా చేసుకోవాలని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

## యోగ ద్వారా ఆరోగ్యంపదిలం, మనసుకు ఉల్లాసం

### జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా యోగా గురువు భరత్ భూషణ్ ఆధ్వర్యంలో యోగ ఆసనాలు వేయించి వాటి యొక్క ప్రాముఖ్యతను, ఆరోగ్యకరమైన ఫలితాలను తెలియజేశారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ యోగా భారత దేశ సంస్కృతిలో భాగంగా శారీరక ఆరోగ్యానికే కాకుండా మానసిక ఆరోగ్యానికి సహాయపడే యోగాను ప్రధాని నరేంద్రమోదీ ప్రత్యేక కృషితో ప్రపంచమంతా గుర్తించి ప్రతీ సంవత్సరం జూన్ 21 ను "ప్రపంచ యోగా దినోత్సవం" జరుపుకుంటుందని కొనియాడారు. సౌత్ ఎండ్ పార్క్ కాలనీకి చెందిన మహిళలుభంగిమల సాధన ప్రదర్శన చేసి అందరికీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మన భారతీయ సంస్కృతైన సనాతన ధర్మం యొక్క యోగా ఆసనాలు ప్రజలు అలవాటు చేసుకొని ప్రతి రోజు సాధన చేయడం వలన ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్ జెలెంధర్ రెడ్డి, వక్త మల్లికార్జున్ రెడ్డి, పరిసర కాలనీల సంక్షేమ నాయకులు, మహిళలు, సీనియర్ సిటిజన్స్, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్వాప్నికుడు ప్రొఫెసర్ జయశంకర్

**రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం**

**చేవెళ్లలో ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త వర్ధంతి వేడుకలు**

చేవెళ్ల జూన్ 21(ప్రజా జ్యోతి): ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా జీవితాన్ని ధారపోసిన గొప్ప మహనీయుడు, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అని పలువురు నాయకులు కొనియాడారు. శనివారం తెలంగాణ సిద్ధాంతకర్త







స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్ధంతి వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి కులములు వేసి ఘన నివాళు



లర్పించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, నరేందర్ గౌడ్, రవీందర్, ఏఎంసీ డైరెక్టర్ జనార్ధన్, మాజీ సర్పంచ్ భీమయ్య, శ్రీనివాస్ చారి, ఆనంద్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు. జయశంకర్ కు నివాళి అర్పించిన బిజెపి నేత మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ వస్తే సంబంధ వర్గాలకు మేలు జరుగుతుందని భావించిన మొదటి వ్యక్తి జయశంకర్ అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అనంతరెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి, శర్వలింగం, అవుసుల శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆర్డర్ తో స్టే - వ్యాకేట్ అయిపోయింది

**అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోండి**

**జోనల్ కమిషనర్ కు కాంగ్రెస్ నేత యుగంధర్ రెడ్డి వినతి**



బాలానగర్, జూన్ 21 (ప్రజా జ్యోతి) :బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అక్రమంగా నిర్మించిన భారీ భవనంపై తక్షణమే చర్యలు చేపట్టాలని కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి శనివారం మధ్యాహ్నం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి ఓ.ఎస్. నెం : 97 ఆఫ్ 2024 లోని 2వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, 13వ అడిషనల్ ఫస్ట్ క్లాస్ జడ్జి, కూకట్ పల్లి వారి ఆదేశాల్లో పిటిషనర్ దారుడు అయిన ఆవుల రవీందర్ రెడ్డి కూకట్ పల్లి సర్కిల్ అధికారులు ఆకారంగా అడ్డుతగుతున్నారని వేసిన టెంపరరీ ఇంజక్షన్ ను డిస్మిస్ చేసింది. ఇదే కాకుండా గతంలో ఇచ్చినస్టేటస్ కో ఆర్డర్ ను వ్యాకేట్ చేసినట్లు తెలిపే కోర్టు కాపీని జోనల్ కమిషనర్ కు అందజేస్తూ పూర్తి వివరాలు వివరించారు. తక్షణమే కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అక్రమంగా నిర్మించిన భవనానికి వ్యాకేట్ నోటీసు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# షాపూర్‌నగర్‌లో భవన నిర్మాణ కార్మికుల అడ్డాను పునరుద్ధరించాలి

**ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య గౌడ్ డిమాండ్**



కుత్బుల్లాపూర్ జూన్ 21(ప్రజా జ్యోతి) షాపూర్ నగర్ భవన నిర్మాణ కార్మికుల అడ్డాను పునరుద్ధరించాలి డిమాండ్ ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు ఐలయ్య గౌడ్ డిమాండ్ షాపూర్ నగర్ మెయిన్ రోడ్డు రంగ భుజంగ వద్ద దాదాపు 30 సంవత్సరాల నుండి భవన నిర్మాణ కార్మికులు అడ్డగా ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారు రోడ్డువైండింగ్ పేరుతో ఈ అడ్డాను మరియు మధ్యాహ్న భోజన క్యాంటీన్ డబ్బా ను తొలగించి దాదాపు 500 మంది భవననిర్మాణ కార్మికులు అడ్డ కూలీలు రోడ్డు పాలు చేసి వారి పొట్ట కొడుతున్నారు అధికారులు వెంటనే స్పందించి పునరావాసం కల్పించాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ ఐ ఎన్ టి యు సి బృందం అర్జీ పత్రం అందించి భవన నిర్మాణ కార్మికులకు పునరావాసం భోజనం వసతి కల్పించాలని కోరారు స్పందించిన ఉప కమిషనర్ నరసింహ భవన నిర్మాణ కార్మికులను అడ్డాను పరిశీలించి పునరా వాసంకల్పిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్ బాబు ఐ ఎన్ టి యుసిజిల్లా నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఏం జనార్దన్ దరిపెల్లి యాదగిరి వినతి పత్రం అందించారు

## రంగారెడ్డి జిల్లా జన సమితి పార్టీ కమిటీ

# జిల్లా ఉపాధ్యక్షునిగా పగడాల రమణ



కేశంపేట జూన్ 21 (ప్రజా జ్యోతి) ప్రతినిధి రంగారెడ్డి జిల్లా జన సమితి పార్టీ కమిటీ ప్లీనరీ సమావేశం హైదరాబాదు ఎల్బీనగర్ లోని భాగ్యనగర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు ఈ కార్యక్రమం పల్లె వినయ్ కుమార్ అధ్యక్షతనలో ప్లీనరీ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి జన సమితి పార్టీ మద్దతు ఇచ్చి టిఆర్ఎస్ పార్టీ నియంత పాలనను కూలదోసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి పట్టం కట్టబెట్టిందన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషిచేసిన రాష్ట్ర జన సమితి నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తూ పాలనలో భాగస్వాములమై ప్రభుత్వంతరపున ప్రజలను ఆదుకుంటామని అన్నారు ఈ కమిటీ ప్లీనరీ సమావేశంలో రంగారెడ్డి జిల్లా నూతన జన సమితి కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా దార సత్యం ప్రధాన కార్యదర్శిగా కొత్త రవి జిల్లా ఉపాధ్యక్షులుగా కేశంపేట మండలం సుందర పురం గ్రామానికి చెందిన పగడాల రమణని ఎన్నుకోవడం జరిగింది పగడాల రమణ చాలా సంవత్సరాలుగా హైదరాబాదులో విద్యావంతుల వేదికలో పనిచేశారు రమణను ప్లీనరీ జన సమితి కమిటీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు రంగారెడ్డి జిల్లా ప్లీనరీ జన సమితి కమిటీ జిల్లా ఉపాధ్యక్షునిగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ అధినేత కోదండరామ్ గారికి పార్టీ కండువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు

అదేవిధంగా పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు ఎల్లవేళలా పార్టీ కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బేరి రమేష్ ధర్మ అర్జున్ నరసయ్య ఆశప్ప జిల్లా కమిటీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు

# ఓజీహెచ్ఎస్ లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



హైదరాబాద్, జూన్ 21 (ప్రజా జ్యోతి) :11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం హిమాయత్‌నగర్ ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్(ఓజీహెచ్ఎస్)లో వారం రోజుల పాటు పాఠశాల యోగా బోధకులు రంజిత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ముగింపు సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ప్రార్థన మాణికొండ మాట్లాడుతూ 'ఒక భూమి, ఒక ఆరోగ్యం కోసం యోగా' అనే థీమ్ తో నేటి పోటీ ప్రపంచంలో శారీరక శక్తి, మానసిక స్పష్టత, అంతర్గత శాంతిని పెంపొందించడంలో యోగా ప్రాముఖ్యతను వివరించారు. యోగా దైనందిన జీవితానికి బలం, శాంతి, సమతుల్యతను తెచ్చే ఒక బహుమతి అని చెప్పారు. ఓజీహెచ్ఎస్ స్వచ్ఛంద సేవకులు అర్పన, ఆదిత్య, ఇషా ఫౌండేషన్ సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్, డీన్ రామాంజులు, సీబీఎస్ఈ ప్రిన్సిపాల్ రేఖా రావు, ప్రీ-ప్రైమరీ ప్రిన్సిపాల్ ఫాతిమా ఖాజిమ్ పాల్గొన్నారు.

## ఫినోమ్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు



హైదరాబాద్, జూన్ 21 (ప్రజా జ్యోతి) : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రముఖ హెచ్ఆర్ టెక్నాలజీ కంపెనీ ఫినోమ్ దేశ వ్యాప్తంగా ఉన్న కార్యాలయాల్లో విశాఖపట్నం, హైదరాబాద్(హైటెక్ సిటీలోనీ), బెంగళూరులో 1100 మందికి పైగా ఉద్యోగులతో యోగా, ధ్యానం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్లు ఫినోమ్ హెచ్ఆర్, టాలెంట్ అక్విజిషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పిండి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఫినోమ్ ఎండీ నాంచారయ్య బాయిరెడ్డి నేతృత్వంలో సంస్థలో మానసిక ఆరోగ్యాన్ని ముఖ్యంగా పరిగణిస్తున్నారని అన్నారు. కొత్తగా జాయిన్ అయ్యే ప్రతి ఉద్యోగి మొదటి రోజే ధ్యానం చేసి ఆ తర్వాత పనిలో చేరతారని తెలిపారు. ఈ వేగమైన టెక్ ప్రపంచంలో ఉద్యోగుల మానసిక ఆరోగ్యాన్ని కాపాడటం చాలా అవసరం అన్నారు. మంచి పని చేయాలంటే మనసు ప్రశాంతంగా ఉండాలని, అందుకే యోగా,ధ్యానం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒత్తిడితో కూడిన కార్పొరేట్ ప్రపంచంలో, ఫినోమ్ సంస్థ ఉద్యోగుల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందన్నారు.

## వరంగల్‌లో సివిల్ సర్వీసెస్ ఎలా క్లియర్ చేయాలి అనే అంశంపై సెమినార్



శేరిలింగంపల్లి, జూన్ 21 (ప్రజాజ్యోతి): హైదరాబాద్‌కు చెందిన ఆర్క్ రిఫ్లెక్షన్స్ అకాడమీ ఆధ్వర్యంలో, వింగ్స్ మీడియా, మీడియా హౌస్, మరియు గీత అడ్వర్టైజింగ్ సంయుక్తంగా,హనమకొండ,వరంగల్‌లోని హరిత కాకతీయ హోటల్ ప్రాంగణంలో "సివిల్ సర్వీసెస్ ఎలా క్లియర్ చేయాలి అనే అంశంపై ఒక ప్రత్యేక సెమినార్‌ను విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆర్క్ రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ యూపీఎస్ సి ర్యాంకర్ (2014) అయిన డా. జి. వివేకానంద కీలక వక్తగా హాజరై, విద్యార్థులకు సివిల్ సర్వీసెస్ పరీక్ష సిద్ధత, లక్ష్య నిర్ధారణ,విజయానికి అవసరమైన మానసిక స్థితిపై విలువైన సూచనలు అందించారు.ఆయన మాట్లాడుతూ, సివిల్ సర్వీసెస్ క్లియర్ చేయాలంటే రోజుకు 15 గంటలు చదవాల్సిన అవసరం లేదు, బదులుగా నిరంతరమైన ప్రాక్టీస్,క్రమశిక్షణ, మరియుఫోకస్ ఉన్న అధ్యయనం అవసరమని అన్నారు.సివిల్ సర్వీసెస్ అనేది ఇంటెలిజెన్స్ కంటే ఫోకస్ గేమ్" అని చెప్పుతూ,శ్రమ కన్నా స్మార్ట్ ప్రిపరేషన్‌కి ప్రాముఖ్యతనిచ్చారు.ఒక విద్యార్థి అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ,యూపీఎస్ సి అనేది అన్ని పరీక్షలకు తల్లి అని పేర్కొన్నారు డా.వివేకానంద. యూపీఎస్ సీ కోసం చేసే ప్రిపరేషన్ ద్వారా విద్యార్థులు ఇతర ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలలో కూడా సులభంగా విజయం సాధించగలగడం సాధ్యమవుతుందని చెప్పారు.ఈ సెమినార్‌లో వింగ్స్ మీడియా డైరెక్టర్ గిరి ప్రకాష్ మరియు జి 5 మీడియా గ్రూప్ డైరెక్టర్పి గణేశ్ పాల్గొన్నారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

### వికారాబాద్ జిల్లా కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు



పరిగి, జూన్ 21 (ప్రజాజ్యోతి) : చట్టాల పైన ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని వికారాబాద్ జిల్లా కోర్టు, డిఎల్ఎస్ఎ సెక్రటరీ వెంకటేశ్వర్లు అన్నారు. అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం పరిగి పట్టణంలో ఎంపిడిఓ హాలులో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన చైల్డ్ లేబర్ చట్టం గురించి మాట్లాడుతూ పసి పిల్లలను చదివించాలని, 18 సంవత్సరాల లోపు పిల్లలు చదువుకోవాలని ఆయన సూచించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్నట్లైతే వారిపై చట్టారీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బాల్యవివాహాల చట్టం గురించి వివరిస్తూ బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లిళ్లు చేయాలని చట్టం చెబుతుందని అందుకు అనుగుణంగానే నడుచుకోవాలని అన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వరకట్న వేధింపులకు గురైన మహిళలకు వరకట్న వేధింపుల చట్టం ఉందని ఆ చట్టం గురించి మహిళలు తెలుసుకోవాలన్నారు. అదే విధంగా సీనియర్ సిటిజన్ యాక్ట్ కూడా ఉందని తల్లిదండ్రుల ఆస్తులను తీసుకుని వదిలేస్తే సీనియర్ సిటిజన్ యాక్ట్ పని చేస్తుందని అలాంటి సమయంలో ఆర్డీవో ద్వారా విచారణ జరిపించి తల్లిదండ్రుల సంక్షేమం చూసుకోవడానికి ఈ చట్టం పనిచేస్తుందన్నారు. ఉపాధిహామీ చట్టం ద్వారా గ్రామాల్లో కార్మికులకు ఉపాధి కల్పించడానికి తీసుకురావడం జరిగిందని ఈ చట్టాలు కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు లేబర్ చట్టం ఉందని ఆ చట్టం గురించి కూడా తెలుసుకోవాలన్నారు . లేబర్ కార్డ్ పొందిన ప్రతి కార్మికుడికి ఇన్సూరెన్స్ వర్తిస్తుందని, అలాగే కార్మికుడి కూతురు పెళ్లి లకు, డెలివరీలకు ప్రోత్సాహం కింద నగదు లభిస్తుందన్నారు. ఇతర చట్టాల పై అవగాహన కల్పించారు. కార్యక్రమం ఏర్పాటు చేసిన అంకిత స్వచ్ఛంద సంస్థ ను ఆయన అభినందించారు. అనంతరం లేబర్ కార్డు ద్వారా లేబర్ ట్రైనింగ్ పొందిన కార్మికులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప, లీగల్ ఎయిడ్ కాన్సిల్ అడ్వకెట్లు వెంకటేష్, రాములు, శ్రీనివాస్, అంకిత స్వచ్ఛంద సంస్థ స్టేట్ కో ఆర్డినేటర్ డానియల్, వికారాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, లీగల్ ఎయిడ్ కాన్సిల్ అడ్వకెట్లు వెంకటేష్, రాములు, శ్రీనివాస్, అంకిత సంస్థ ప్రతినిథులు అనంత్, ప్రశాంత్, సాయితేజ, తదితరులు పాల్గొన్నారు.





# శోభన బస్ స్టాప్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చెయ్యాలి

### శోభన బస్ స్టాప్ లో సంతకాల సేకరణ

### సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్



బాలానగర్, జూన్ 21 (ప్రజా జ్యోతి) :కూకట్ పల్లి నియోజకవర్గం లోనీ బాలానగర్ మండలం లో శోభన బస్ స్టాప్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చెయ్యాలి అని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో శోభన బస్ స్టాప్ లో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతు శోభన బస్ స్టాప్ లో రోజు వందలాది మంది రోడ్లు దాటుతుంటారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేక రోడ్ క్రాసింగ్ చాలా దూరం ఉండటం తో బ్రిడ్జి ఎక్కి క్రాస్ చేస్తూ చాలా ఇబ్బంది లు పడుతున్నారు. ఇప్పటి వరకు చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. చాలా మంది క్షతగ్తులు అయినారు. రోజు రాజుకాలని లోనీ వార్డ్ ఆఫీస్ దగ్గర ప్రభుత్వ స్కూల్ కీ ఫతేనగర్, గౌతమ్ నగర్, శోభన కాలనీ నుండి వస్తుంటారు. పిల్లలు ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేక పోవడం తో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. జీ హెచ్ ఎం సి నుండి వచ్చిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నీ అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం పేరోజ్ గూడ లో ఎవరికీ ఉపయోగం కానీ ప్రాంతంలో నిర్మాణం చేసి ప్రభుత్వ ధనం నీ నిర్వీర్యం చేశారని ఆరోపించారు. వెంటనే కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు శోభన బస్ స్టాప్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చెయ్యాలని హెచ్చరించారు. లేని పక్షం లో ప్రజలను వివిధ రాజకీయ పార్టీ లను కలుపుకొని ఆందోళన పోరాటాలు చేస్తాం అని హెచ్చరించారు. ప్రజా పాలన అంటే ప్రజలకు అవసరం అయిన వాటిని నిర్మాణాలు చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఎం పార్టీ బాలానగర్ మండల కమిటీ సభ్యులురాలు ఏ.విజయ, శ్రీను, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిలుకూరులో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

### ఘెచ్‌పిఎస్ చిలుకూర్ వేదికగా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో



**మొయినాబాద్ :జూన్ 21 (ప్రజా జ్యోతి )** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని అయుష్ శాఖ, యువజన సంఘాల సమైక్య మరియు స్వ్యూర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాల (జి హెచ్ పి ఎస్), చిలుకూర్ ప్రాంగణంలో విస్తృత స్థాయిలో యోగా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఒక భూమి ఒక ఆరోగ్యం” అనే విశ్వస్థాయి థీమ్‌తో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలలో ఆరోగ్యపరమైన చైతన్యం పెంపొందించడానికి, యోగా ప్రాధాన్యాన్ని తెలియజేయడానికి ఉద్దేశించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెవెళ్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీ భీమ భరత్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ జ్యోతి, ఎంఈఓ మల్లయ్య గారు, జీహెచ్‌డీ వైద్యాధికారి డాక్టర్ సమ్యుక్తా రాణి,వైద్యాధికారి డాక్టర్ సాయిబాబా, ప్రధానోపాధ్యాయుడు నర్సింహులు గారు, తదితరులు హాజరయ్యారు.

కార్యక్రమంలో యోగా శిక్షకురాలు శ్రీమతి యెల్గాణి మహేశ్వరి గౌడ్ కామన్ యోగా ప్రోటోకాల్‌కు అనుగుణంగా యోగా ఆసనాలు, ప్రాణాయామాలు, ధ్యాన పద్ధతులను అద్భుతంగా వివరించారు. విద్యార్థులు, యువత, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని ఆసక్తిగా అనుసరించారు.ఇటీవలి కాలంలో గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయికి యువజన శక్తిని ఆరోగ్య దిశగా మలుపు తిప్పాలన్న లక్ష్యంతో యువజన సంఘాల సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మనయ్య గారు ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలిచారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ యోగాను జీవనశైలిలో భాగంచుకోవడం వల్ల మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చు. ఆయుష్ విధానాలు ప్రజారోగ్యానికి ప్రధాన ఆయుధాలు” అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో, యువతలో యోగా పట్ల అవగాహన పెంపొందించేలా సంయుక్తంగా పని చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.కార్యక్రమం చివర భాగస్వాములందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, యోగా ద్వారా ఆరోగ్యంగా ఉన్న సమాజాన్ని నిర్మించాలన్న సంకల్పంతో కార్యక్రమం ముగిసింది.



# ఫార్మా రైతుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి

### ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంకు రైతుల వినతి



**యాచారం, జూన్ 21 (ప్రజాజ్యోతి):** రైతులందరికీ రైతు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని పలువురు ఫార్మా భూ బాధిత రైతులు అన్నారు. టీజేఎస్ నిర్వహించిన జిల్లా ప్లీనరీ సమావేశంలో ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాంను ఫార్మాసిటీ భూ బాధిత రైతులు కలసి వినతి అందజేశారు. ఫార్మాసిటీ భూ సేకరణకై భూములు ఇవ్వని రైతుల భూములకు గత ప్రభుత్వం అవార్డులు జారీ చేయడం హైకోర్టు తప్పుగా భావించి అవార్డులను రద్దు చేసిందని అన్నారు. ఫార్మా గ్రామాల్లో సేకరించిన భూములను స్వాధీన పరచుకోవద్దని స్టే ఆర్డర్ ఉండగా నిర్దేశిత కోర్టు ఆర్డర్ ను అగౌరవ పరుస్తూ కోర్టును ధిక్కరిస్తూ తాము మద్దతు ఇచ్చే ప్రభుత్వం భూములకు కంచె వేయించిందని అన్నారు. ఈ విషయంలో ఇప్పటికే కలెక్టర్, ఆర్డిఓ, తహసీల్దారులకు హైకోర్టు ద్వారా షోకాజ్ నోటీసులు జారీ చేసిందన్నారు. ఫోర్త్ సిటీ భూ సేకరణకై 2500 ఎకరాల భూమిని ఫోర్త్ సిటీ కోసం సేకరిస్తుందని ఈ నేపథ్యంలో ప్రకటనలు ఎన్నో వస్తున్నాయని చట్ట వ్యతిరేక ప్రకటనలు ఇవ్వడం తగదని విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఫార్మాసిటీకి ఇవ్వని 2500 ఎకరాల భూముల్లో రైతులు వ్యవసాయం చేసుకొని జీవనోపాధి పొందుతారని అన్నారు. అలా కుదరని పక్షంలో మరోచోట 2500 ఎకరాల భూమిని కేటాయించాలని విన్నవించారు. నిషేధిత భూముల్ని ఆన్లైన్లో నమోదు చేసి రైతు భరోసా, రైతు భీమా, రుణమాఫీ కల్పించేలా పంట రుణాలు మంజూరయ్యేలా విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతిలో విన్నవించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దూసరి రమేష్, టీజేఎస్ రాష్ట్ర సభ్యులు దారసత్యం, టీజేఎస్ నియోజకవర్గ ఇన్చార్జి సామ నిరంజన్ ఇతరులతో పాటు రైతులు వినతి అందజేసిన వారిలో ఉన్నారు.

# జీవన విధానంలో యోగ భాగం కావాలి

### చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ కాంచన లత





**చేవెళ్ల జూన్ 21(ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరి జీవన విధానంలో యోగ భాగం కావాలని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత అన్నారు. చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులతో కలిసి అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ యోగ సాధన మన రోజువారీ జీవితంలోని ప్రాముఖ్యతను విద్యార్థుల వివరించారు. యోగా సాధన శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరిచడమే కాకుండా, మానసిక ప్రశాంతత, భావోద్వేగ సమతుల్యత అంతర్గత శాంతిని పెంపొందిస్తుందని ఆమె పేర్కొన్నారు. అయితే విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని యోగా ప్రాధాన్యతను ఆసక్తితో గ్రహించారు. ప్రతి ఒక్కరు యోగాన్ని జీవితంలో భాగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని ఆనందకరమైన, జీవితాన్ని గడపాలని చెప్పారు. సమాజంలో సౌహార్దం పెంపొందించడంలో తోడ్పడాలని ఆమె ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం అందరికి యోగా సాధనను జీవితాంతం కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం. రమేశ్ బాబు, కళాశాల అధ్యాపకులు డా. సుర్య నారాయణ డా మలిక్, డా విజయలక్ష్మి, డా విష్ణుప్రియ, డా కవిత, డా ప్రణీత, డా.తులసి, మరియు కళాశాల ఆఫీస్ సిబ్బంది రేఖ, దామోదర్, చెన్నయ్య, పుష్ప పాల్గొన్నారు.

# ఎం బి కృష్ణ యాదవ్ జన్మదినం ఘనంగా నిర్వహించిన సంఘం సభ్యులు



**శేరిలింగంపల్లి,జూన్ 21 (ప్రజాజ్యోతి):** టి జి ఓఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎమ్ బి కృష్ణ యాదవ్ జన్మదినాన్ని పురష్కరించుకొని హైదరాబాద్ జలమండలి కార్యాలయమునందు సంఘం తరపున సంఘ కార్యదర్శి వాటర్ బోర్డ్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్,సంఘ అసోసియేట్ అధ్యక్షులు డి డి సోషల్ వెల్ఫేర్ ఆశన్నగారు, సంఘ కోషాధికారి,డి ఎ ఓ , జి హెచ్ ఎంసీ ఎం వి రమణ అద్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.వారి సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో వారు మరిన్ని మంచి పధవులు పొందాలని, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో తులతూగాలని ఆశీర్వదించారు. ఈ వేడుకలలో హైదరాబాద్ నగరం టి జి ఓఎస్ కార్యదర్శి నిరంజన్ రెడ్డి,టీఎన్జీవో కేంద్ర కమిటి ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, వాటర్ వర్క్స్ శాఖ అధికారులు, అనధికారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కుంట్లూరు హై స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం




**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 21 (ప్రజా జ్యోతి)** భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునందుకొని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కుంట్లూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులతో కలిసి పాల్గొని పలు యోగాసనాలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ సురేఖ మాట్లాడుతూ జూన్ 21వ రోజును యోగ మాసంగా గుర్తించి శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి నిజజీవితములు యోగాను ఒక భాగంగా చేసుకొని నిజజీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకొని ఆచరించుకోవడానికి ఇంటింటికి యోగా చేరే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పించడం గొప్ప విషయం అన్నారు. కేవలం జూన్ 21వ రోజు మాత్రమే యోగా చేసి వదిలి వేయకుండా ప్రతి వ్యక్తి జీవితంలో యోగ జీవన విధానం కావాలన్నారు.ఎన్నో మానసిక శారీరక రోగాలకు యోగ దివ్య ఔషధంలా పనిచేస్తుందన్నారు.ఈ సందర్భంగా హైస్కూల్ అధ్యాపక బృందం ప్రతి విద్యార్థినీ విద్యార్థులు యోగాను తమ దినచర్యగా చేసుకొనేలా అవగాహన కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ పూర్వ విద్యార్థులు పాల్గొనడం మరో విశేషం.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం డి.శ్రీదేవి,భాగ్యమ్మ సతీష్ కిషన్ శ్రీనివాస్ రామ్మోహన్ రెడ్డి మురళీకృష్ణ శిరీష,అటెండర్ అన్వర్ బాయ్,మాజీ కౌన్సిలర్ సాధు శ్రీనివాస్, న్యాయవాది బాల్రెడ్డి, యోగా గురువు కృష్ణయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టాక్స్ సెమినార్




**హైదరాబాద్, జూన్ 21 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఒక రోజు టాక్స్ సెమినార్ ను నిర్వహించారు. నాంపల్లి రెడ్ హిల్స్ ఫ్యాప్సి భవన్ లో జీఎస్టీ, ఇంకమ్ టాక్స్ లపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సదస్సులో కమర్షియల్ టాక్స్ కమీషనర్ హరిత ఐఏఎస్, ఎన్ ఫోర్స్ మెంట్స్ జాయింట్ కమీషనర్ అరవింద రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ మెంబర్స్ డైరెక్టరీని ఆవిష్కరించారు. కమిషనర్ హరిత ఐఏఎస్ రాష్ట్ర పన్నుల ఆదాయం ఎలా పెంచాలో అసోసియేషన్ సభ్యులకు పలు సూచనలు చేశారు. పలు అంశాల్లో సమగ్ర విశ్లేషణ, సమస్యల పరిష్కారం, సందేహాల నివృత్తి పై అవగాహన కల్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కే.నర్సింగ రావు మాట్లాడుతూ మెంబర్స్ సందేహాలని సంఘ సభ్యులకు నాలెడ్జ్ పెంపొందించేందుకు ఇలాంటి సెమినార్ లు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. ఈ సెమినార్ లో అసోసియేషన్ ఛీఫ్ అడ్వైజర్ పీవీ సుబ్బారావు, స్పీకర్లు చార్టర్డ్ అకౌంట్స్ ఆశిష్, గణేష్, శిరీష్, ఉపాధ్యక్షులు కేవి రమణ మూర్తి, బి.దుర్గాప్రసాద్, కార్యదర్శి పి.గోపాల్, కోశాధికారి హుస్సేన్ వలి లతో పాటు జిసి మెంబర్స్ అసోసియేషన్ సభ్యులు 2 వందలకు పైగా లైఫ్ మెంబర్స్ పాల్గొని విజయవంతం చేసారు.

# గ్రామీణ యువతకు నాణ్యమైన భవిష్యత్‌కు వేదిక

**చెవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల**

**చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలత**

**చేవెళ్ల జూన్ 21(ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంత యువతకు నాణ్యమైన ఉన్నత విద్యను అందిస్తూ, విద్య, శిక్షణ మరియు ఉపాధి అవకాశాల్లో ముందంజ వేస్తున్న చెవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2008లో స్థాపించబడినప్పటి నుండి ఆశాజనకంగా అభివృద్ధి చెందుతోంది. నేటి టెక్నాలజీ ఆధారిత ప్రపంచానికి అనుగుణంగా మారుతూ, గ్రామీణ విద్యార్థుల భవిష్యత్‌కు కొత్త దారులు వేసే ప్రయత్నంలో ఉంది.

ప్రస్తుతం ఉన్నత విద్యా మండలి నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్ ) ద్వారా ప్రవేశ ప్రక్రియ కొనసాగుతుంది. రెండో విడత నమోదు మే 30 నుండి జూన్ 8 వరకు పూర్తవగా, జూన్ 18న సీట్ల కేటాయింపు జరగనుంది. తరగతులు జూన్ 30న ప్రారంభం కానున్నాయి. దీనితో పాటు, దోస్త్ మూడో విడతవివరాలు కూడా వెలువడినాయి.

**దోస్త్ మూడో విడత ( ఫేస్) అడ్మిషన్ షెడ్యూల్ - 2025**

**ఆన్‌లైన్ నమోదు వెబ్ ఆప్షన్లు:**
జూన్ 13 నుండి జూన్ 19 వరకు
సీట్ల కేటాయింపు: జూన్ 23
సెల్ఫ్ రిపోర్టింగ్: జూన్ 28 వరకు
తరగతుల ప్రారంభం: జూన్ 30

**గమనిక:** ఇది చివరి అవకాశం కావొచ్చు. ఇంకా డిగ్రీ కోర్సుల్లో చేరని విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి.






**కోర్సులు మరియు అవకాశాలు ఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చేవెళ్ల**

బి కాం ( కంప్యూటర్ అప్లికేషన్)
బి ఏ. (తెలుగు ఇంగ్లీష్ మీడియం)
బిఎస్సి . (లైఫ్ సైన్సెస్ మరియు ఫిజికల్ సైన్సెస్)

కేవలం విద్యనే కాక, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, కమ్యూనికేషన్ స్కిల్స్, మరియు ఉద్యోగావకాశాల కోసం ప్లేస్‌మెంట్ శిక్షణ కార్యక్రమాలు కూడా అందిస్తున్న ఈ కళాశాల, కార్పొరేట్ రంగాల్లో స్థిరమైన ఉద్యోగాలకై విద్యార్థులను సిద్ధం చేస్తోంది.

ప్రభుత్వ కళాశాలలలో అందుబాటులో ఉన్న నాణ్యమైన వసతులు, తక్కువ ఖర్చుతో సుస్థిర విద్యా మౌలిక వసతులు, మరియు భద్రతా వాతావరణం గ్రామీణ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంది. చెవెళ్ల డిగ్రీ కళాశాల ఈ లక్షణాలన్నింటినీ సమృద్ధిగా కలిగి ఉండి, విద్యార్థుల విశ్వాసాన్ని పొందిన విద్యాసంస్థగా నిలుస్తోంది.

**విద్యార్థులకు సూచన**

విద్యార్థులు దోస్త్ వెబ్ సైట్ ద్వారా తమ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలి. అవసరమైన సహాయాన్ని పొందడానికి లేదా మరింత సమాచారం కోసం చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సంప్రదించగలరని కోరారు.

## ప్రగతి సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు దివంగత కాంగ్రెస్ నాయకుడు పాండు ముదిరాజ్ వర్ధంతి

**పేద విద్యార్థులకు పాఠ్య, నోటు బుక్కుల పంపిణీ**

**టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**




**కూకట్ పల్లి, జూన్ 21 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ ప్రగతి సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు దివంగత కాంగ్రెస్ నాయకుడు పాండు ముదిరాజ్ పదవ వర్ధంతి సందర్భంగా శనివారం ఫతేనగర్ భగత్ సింగ్ పార్కులోని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫతేనగర్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ మేరకు ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకుని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా విద్య అందిస్తుంటే ప్రైవేటు పాఠశాలలు రూ.వేలల్లో ఫీజులు వసూలు చేస్తూ సామాన్యులను ఇబ్బందికి గురి చేస్తున్నా కొందరు తల్లిదండ్రులు పాఠశాలకు పిల్లలను తీసుకెళ్లేందుకు కొందరు బస్సులలోకి వచ్చి ప్రైవేటు పాఠశాలల పంపించాలని ప్రచారం చేస్తున్నార్నార్నారని తెలిపారు. అనంతరం ప్రగతి సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు సంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లక్ష్మయ్య, టీపీసీసీ సెక్రటరీ ప్రోటో కాల్ కమిటీ సభ్యుడు సూరజ్ కుమార్ తివారి, కె. రాజు, కె. రమేష్, నార్సింగ్ రావు, చిటకోరు కృష్ణ, మధు, ప్రకాష్ ముదిరాజ్, అస్లాం, శివ చౌదరి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ముదుమల్ మెగలిథిక్ మెనహైర్ సైట్ సందర్శించిన ప్రముఖులు



**హైదరాబాద్, జూన్ 21 (ప్రజా జ్యోతి) :** నారాయణపేట జిల్లా ముదుమల్ మెగలిథిక్ మెనహైర్ స్థలంలో కొనసాగుతున్న పరిశోధనలో భాగంగా, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్(డిహెచ్ ఏటీ), తెలంగాణ ప్రభుత్వం వారి హెరిటేజ్ విభాగం సంయుక్తంగా, ఉస్మానియా విశ్వవిద్యాలయం పురావస్తు శాస్త్ర విభాగం విద్యార్థులు, అధ్యాపకులను శనివారం సందర్శనకు ఆహ్వానించారు. ఈ సందర్శన లక్ష్యం, దక్షిణ భారత దేశపు ఆదిమ మానవుల జీవనశైలి, అంత్యక్రియల ఆచారాలపై లోతైన అవగాహన కల్పించడం, విద్యార్థులకు, భౌతిక సంస్కృతి, సమాధి రకాలూ, స్థల నిర్మాణ ప్రక్రియలను ప్రత్యక్షంగా పరిశీలించే అరుదైన అవకాశం కల్పించడం, ఇవి తరగతి గదిలో మాత్రమే నేర్చుకోలేని విలువైన అనుభవాలు జూన్ 20, 21 తేదీలలో ముదుమల్ మెగలిథిక్ మెన్హిర్స్ ప్రాంగణాన్ని పలువురు నిపుణులు సందర్శించారు. ఈ బృందంలో డిహెచ్ ఏటీ చైర్మన్ వేదకుమార్ మణికొండ, కో–ఆర్డినేటర్ సయద్ ఖైజర్, మెగలిథిక్ నిపుణులు, హైదరాబాద్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కె.పి.రావు, పురావస్తు విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జయశ్రీ, స్వపతి, బుద్ధవనం శ్యామ్ సుందర్, ఆర్కిటెక్ట్ రామరాజ్, తెలంగాణ ప్రభుత్వ హెరిటేజ్ శాఖ మహబూబ్‌నగర్ ప్రతినిధి టి.నాగేశ్, డా.ప్రవీణ్, జనాబ్ నిజాముద్దీన్(హెడ్‌మాస్టర్), జనార్ధన్ రెడ్డి, మీనాకుమారి, కుమురయ్య, శ్రీనివాసులు జెడ్ పి ఎస్ఎస్ ముదుమల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి

### ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివి..కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, జూన్ 21 (ప్రజాజ్యోతి):** ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేనివని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.ఆ మహనీయుని వర్ధంతి ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోగల జయశంకర్ సర్కిల్ లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ప్రొఫెసర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో ప్రజల వెన్నంటి ఉండి రాష్ట్రసాధనలో భాగస్వాములయ్యారని చెప్పారు.తెలంగాణ సాధనే ఊపిరిగా శ్వాస ఉన్నంతవరకు ఉద్యమించారని కొనియాడారు.ఒక భారతీయ విద్యావేత్త,సామాజిక కార్యకర్త అని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ అడుగు జాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు,యాదాగౌడ్, గోవింద్ చారీ,కే రాంచందర్,భేరి రాంచందర్ యాదవ్,సంగారెడ్డి, సాయన్న,నిరంజన్,పద్మారావు, గోపాల్ యాదవ్, బస్వయ్య,

రాజ్ కుమార్,శ్రీనివాస్,యాదగిరి, సుధాకర్,సత్యనారాయణ, నరసింహ,సుధాకర్ రెడ్డి,రవీందర్,మహేష్ చారీ,మల్లేష్ యాదవ్, నయీమ్, కృష్ణ, నటరాజ్,తుకారామ్,అనిల్, పంచాంక్షరీ యాదవ్,మహిళా నాయకురాళ్ల సౌజన్య,భాగ్యలక్ష్మి,కుమారి,లక్ష్మి, జయ, సుధారాణి,గౌసియా,కళ్యాణి, ముంతాజ్ బేగం, జయమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి బోరు పంపుకు లక్ష విరాళం

### విరాళం అందజేసిన పిఏసిఎస్ చైర్మన్ డివిఆర్ మాజీ సర్పంచ్ బండారి శైలజా ఆగిరెడ్డి




**చేవెళ్ల జూన్ 21(ప్రజా జ్యోతి):** ప్రజల దాహార్తిని తీర్చి మంచినీటి బోరు పంపుకు చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి లక్ష విరాళం అందజేశారు.

చేవెళ్ళ మండలం అంతారం గ్రామంలో నెలకొన్న మంచి నీటి సమస్య తీర్చేందుకు గ్రామ ప్రత్యేక అధికారి తహశీల్దార్ కృష్ణయ్య ఆధ్వర్యంలో చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి రూ. 1లక్ష రూపాయలతో బోర్ మోటార్ అందజేశారు. దాతలను గ్రామస్తులు అభినందించి సన్మానించారు. నీటి కొరత సమస్య కృషి చేసిన దాతలను గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మిర్జాగూడ గ్రామ మాజీ సర్పంచ్ భీమయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ బాబు, చాకలి సుధాకర్, సత్యనారాయణ, పాష, అనంతయ్య, తరుణ్, ప్రవీణ్, మాణిక్యం, నాగేష్, మణికంఠ, వీరాంజనేయులు, పంచాయతీ సెక్రెటరీ, సిరాజ్, హరి, అనిల్, రామస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పిజెఆర్ స్టేడియంలో ఘనంగా యోగా దినోత్సవం



**శేరిలింగంపల్లి, జూన్ 21 (ప్రజాజ్యోతి):** చందానగర్ లోని పి జె ఆర్ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. పతాంజలి యోగ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో యోగ అభ్యాసకులు పాల్గొని యోగ ప్రోటోకాల్ ను పాటించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు పుట్ట



వినయకుమార్ గౌడ్, తరిగొప్పుల స్వేత, జగన్నాథం, బోనకుర్తి విఠల్ లను అభ్యాసకులు ఘనంగా సన్మనించారు. అనంతరం

వారు మాట్లాడుతూ... యోగ అంటే వ్యాయామ ప్రక్రియ మాత్రమే కాదని అదొక జీవన విదానమని అన్నారు. ప్రాపంచిక ఆందోళనలను తగ్గించి మనిషికి ప్రశాంతతను ప్రసాదించే దివ్య ఔషదం యోగ అని అన్నారు.మనిషి ఆయుష్షును పెంచే సాధన ఏదైన ఉందంటే అది యోగా మాత్రమేనని అన్నారు.

అనారోగ్యాల బారిన పడకుండా ముందే అప్రమత్తం అవ్వాలని, అందుకు నిత్యం యోగానే శరణ్యమని అన్నారు.

ఈ నేపథ్యంలో పలువురు చిన్నారులు యోగా విన్యాసలతో ఆకట్టుకున్నారు.

# సిటీ మోడల్ హై స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 21 (ప్రజా జ్యోతి)** భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునందుకొని హయత్ నగర్ సిటీ మోడల్ హై స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.సిటీ మోడల్ హై స్కూల్ చైర్మన్ ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గము కన్వీనర్ బండారు భాస్కర్ తో కలసి కార్యక్రమంలో పాల్గొని పలు యోగాసనాలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ జూన్ 21వ రోజును యోగ మాసంగా గుర్తించి శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి నిజ జీవితములో యోగాను ఒక భాగంగా ఆచరించుకోవడానికి ఇంటింటికి యోగా చేరే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పించడం గొప్ప విషయం అన్నారు. కేవలం జూన్ వ రోజు మాత్రమే యోగా చేసి వదిలి వేయకుండా ప్రతి వ్యక్తి జీవితంలో యోగ జీవన విధానం కావాలన్నారు.ఎన్నో మానసిక శారీరక రోగాలకు యోగ దివ్య ఔషధంలా పనిచేస్తుందన్నారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థినీ విద్యార్థులు యోగాను తమ దినచర్యగా చేసుకొనేలా అవగాహన కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా నాయకులు పారందా.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉపకారవేతనాలు



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 21(ప్రజాజ్యోతి) :** ప్రతిభ విద్యార్థులకు ఉపకారవేతనాలు అందిస్తున్నట్లు బాయ్ రతన్ బాయి పార్సీ చినొయ్ హై స్కూల్ మేనేజింగ్ ట్రస్టీ నాదిర్ చినొయ్ అన్నారు. శనివారం తన పుట్టిన రోజు సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్ర మంలో ముందుగా విద్యార్థులు, పాఠశాల సిబ్బందితో కలిసి ఆయన కేక్ కట్ చేసారు. అనంతరం నాదిర్ చినొయ్ మాట్లాడుతూ.... 107 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ పాఠశాల ద్వారా సామాన్యులకు సైతం నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెచ్చామన్నారు. గత విద్యాసంవత్సరం పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినందుకు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందించారు.

తమ ట్రస్ట్ ద్వారా వివిధ తరగతులకు చెందిన 260 మంది విద్యార్థులకు 16లక్షల రూపాయలను ఉపకాం`వేతనాలుగా అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధనా చారి,

సీనియర్ ఉపాధ్యాయులు ఎంవీవీ సత్యనారాయణ, రత్నాకర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ భూతానికి మరో యువకుడు బలి



మృతి చెందిన కిరణ్ గౌడ్ ఫైల్ ఫోటో ..

**సికింద్రాబాద్ / కంటోన్మెంట్.జూన్.21(ప్రజా జ్యోతి ):** ఆన్ లైన్ మోసాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఓ పక్కన సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతుంటే.. మరోపక్కన బెట్టింగ్ భూతం అమాయకులను బలి తీసుకుంటోంది. వేలల్లో నగదు పెడితే తక్కువ కాలంలోనే లక్షలు వస్తాయంటూ మోసపూరిత ప్రకటనలు ఇస్తూ నిండా ముంచేస్తున్నారు కేటుగాళ్లు. అందుకు తోడు సోషల్ మీడియా ఓపెన్ చేస్తే చాలు అనేక బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తూ ఇన్ఫ్లూయెన్సర్లు దర్శనమిస్తున్నారు. పలానా బెట్టింగ్ యాప్‌లో రూ.100 పెడితే గంటల వ్యవధిలో ఇంత వచ్చాయి, అంత వచ్చాయంటూ ఊదరకొడుతున్నారు. అమాయకులను బెట్టింగ్ పెట్టేలా రెచ్చగొడుతున్నారు. అలా బెట్టింగ్‌కు అలవాటై లక్షలు మోసపోవడమే కాకుండా చేసిన అప్పులను కట్టలేక యూవకులు ప్రాణాలు సైతం తీసుకుంటు తల్లి దండ్రులకు కన్నీరు మిగులుస్తున్నారు

తాజాగా అలాంటి ఘటనే బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బాపూజీనగర్ లో చోటు చేసుకుంది. బోయినపల్లి ఇనస్పెక్టర్ తిరుపతి రాజు %ఁఱ% శివ శంకర్ లు తెలిపిన వివరాల ప్రకారం .. కిరణ్ గౌడ్ (32 ) అనే యూవకుడు బాపూజీనగర్ బస్తీలో నివాసం ఉంటు స్నేహితులతో కలిసి తిరుగుతూ ఇదే ప్రాంతానికి చెందిన మరి కొంతమంది యూవకుల తో కలిసి బెట్టింగ్ యాప్‌ల కు అలవాటు పడడు. ఈ క్రమం లో కొంతమంది వద్ద అప్పులు చేసాడు అంతటి తో ఆగకుండా కొందరి స్నేహితుల బైకులను తీసుకువెళ్లి వారికీ తెలియకుండా వాటిని కుదవపెట్టి సోముచేసుకుంటూ బెట్టింగ్ యాప్‌లో స్నేహితులతో కలిసి లక్షల రూపాయలు పెట్టాడు. అయితే అందులో మొత్తం పోగొట్టుకున్నాడు బెట్టింగ్ యాప్ లలో పెట్టి అప్పుల పలు అయినాడు ఈ బైకుల విషయం లో పోలీసులకు ఫిర్యాదులు అందగా , బోయినపల్లి అమరజ్యోతి కాలనీ కి చెందిన ఓ మహిళా తన డబ్బులు తిరిగి ఇవ్వాలంటూ కిరణ్ గౌడ్ పైన ఒత్తిడి చేసి పోలీసులకు ఫిర్యాదు చేసింది . అప్పులు లక్షలకు చేరుకోవడంతో తీవ్ర మనోవేదనకు గురైన బాధితుడు మూడురోజుల క్రితం బాగా మద్యం సేవించి ఆన్లైన్లో గడ్డిమందు తెపించుకుని సేవించి ఆత్మహత్య యత్నం చేసాడు. ఈ ఘటన లో మూడురోజులుగా చికిత్స పొందుతున్న కిరణ్ గౌడ్ శనివారం తెలవారు జామున మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించారు దీంతో కిరణ్ గౌడ్ ఆత్మహత్య ఇప్పుడు స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. . కేసునమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు కిరణ్ గౌడ్ మృతికి సదరు మహిళ ఒత్తిడి నే కారణం అంటూ కుటుంభం సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు కాగా బాపూజీనగర్ ప్రాంతం లో కొందరు పెద్ద ఎత్తున్న ఆన్లైన్ బెట్టింగులకు పాలుపడుతున్నట్లు సమాచారం అందినది అని వారి పైన నిగ పెట్టినట్లు వారి పైన చెట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాత్రి సమయాలలో బయట కూర్చుని ఫోన్లలో బెట్టింగులు ఆడుతున్నవారి సమాచారం పోలీసులకు తెలియ చేయాలనీ అయన ప్రజలను కోరారు .

చేతికొచ్చిన కుమారుడు తమను మంచిగా చూసుకుంటాడని నమ్మిన ఆ తల్లిదండ్రులు ఇప్పుడు పుట్టెడు అప్పులతో తీవ్ర దుఖంలో మునిగిపోయారు. ఇప్పటికైనా బెట్టింగ్ భూతాన్ని దేశం నుంచి తరిమికొట్టాలని పలువురు పోలీసులను కోరుతున్నారు

## చేవెళ్ల కోర్టులో ఘనంగా యోగాడే



**చేవెళ్ల, జూన్ 21(ప్రజా జ్యోతి):** చేవెళ్ల కోర్టు ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం కోర్టు ఆవరణలో చేవెళ్ల న్యాయవాదులు యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. యోగ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎన్నో ఉపయోగాలున్నాయనీ ఇది ఒత్తిడిని తగ్గించడమే కాకుండా ఏకాగ్రతను పెంచుతుంది, శ్వాసకోశ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది, శరీర దృఢత్వాన్ని పెంచుతుందని నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది అని అన్నారు. శరీర బరువును నియంత్రించడంలో కూడా ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మహేష్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబెర్స్ తలారి ప్రకాశం, శివరాజ్ గౌడ్ మరియు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాతో నిత్య ఆరోగ్యం మన సొంతం...



**సికింద్రాబాద్/ కంటోన్మెంట్ జూన్ 21 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోయిన్ పల్లి నారాయణ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఉల్లాసభరితంగా నిర్వహించారు.డిజిఎం గోపాల్ రెడ్డి,ఎజిఎం పురుషోత్తం రెడ్డి,పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ లు ప్రారంభించారు.జీవి తంలో చదువుతో పాటు ఆరోగ్యం కూడ ముఖ్యమని,యోగా శారీరకంగా,మానసికంగా ఉల్లాసంగా ఉంచుతుం దన్నారు.యోగాసనాలను ప్రతి మనిషి తమ దైనందిన జీవితంలో ఒక భాగం చేసుకొని నిత్యం యోగాలో నిమగ్నమై ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ సందర్బంగా విద్యార్థులకు యోగా పట్ల అవగాహన పెంచి,ఆవశ్యకత తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఇ చాంప్స కోఆర్డినేటర్ దీప్తి,వైస్ ప్రిన్సిపల్ బబిత,ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు

## పేదల ఆరోగ్య సంక్షేమానికి భరోసా సీఎంఆర్ఎఫ్

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంగోత్ వెంకటేష్**

**లబ్ధిదారునికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత**



**యాచారం, జూన్ 21 (ప్రజాజ్యోతి):** అనారోగ్య బాధితుల ఆరోగ్య సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు అంగోత్ వెంకటేష్ అన్నారు. తక్కల్లపల్లి తండాలోని ఎర్రగొల్ల తండాకు చెందిన రమావత్ తుల్చా అనారోగ్యంతో ఉంటూ మెరుగైన ఆరోగ్యం కోసమై వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చొరవతో సీఎంఆర్ఎఫ్ ద్వారా తూల్చాకు రూ. 32వేల చెక్కు మంజూరు అయ్యింది. మంజూరైన చెక్కును వెంకటేష్ శనివారం స్థానిక మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి లబ్ధిదారునికి అందజేశారు. ఎంతోమంది అనారోగ్య బాధితులకు ప్రభుత్వం ద్వారా అందించే సాయంతో ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందన్నారు. పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందని పేదలకు వరం సీఎం సహాయనిధి అన్నారు. వెంకటేష్ అన్నారు. అర్హులైన వారంతా ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దేశ్యానాయక్, మాజీ సర్పంచ్ రమావత్ మోతిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో శారీరక వ్యాయామం.. మానసిక ప్రశాంతత

**చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం**



**చేవెళ్ల జూన్ 21(ప్రజా జ్యోతి):** యోగాతో శారీరక వ్యాయామం.. మనసుకు ప్రశాంతత లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం అన్నారు.

శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా యోగ ఆసనాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యోగాతో శారీరక వ్యాయామం మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. యోగాతో జీవక్రియ ను పెంచడంలోనూ యోగా ఎంతగానో



ఉపకరిస్తుందని తెలిపారు. నైపుణ్యాన్ని పెంచడంతో పాటు నరాల బలహీనత ను దూరం చేస్తుందని వివరించారు. యోగా ప్రతి రోజు చేయడం వల్ల అనేక లాభాలున్నాయన్నారు. యోగ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎన్నో ఉపయోగాలున్నాయనీ ఇది ఒత్తిడిని తగ్గించడమే కాకుండా ఏకాగ్రతను పెంచుతుంది.శరీర దృఢత్వాన్ని పెంచుతుంది. అంతే కాకుండా యోగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అలాగే శరీరబరువును నియంత్రించడంలో కూడా ఉపయోగపడుతుంది అని అన్నారు. ప్రతి ఒక్కరి జీవన విధానంలో యోగ భాగం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, అదేట్ల శ్రీనివాస్, కేశపల్లి వెంకట్రాంరెడ్డి, పత్తి సత్యనారాయణ, ఇంద్రసేనారెడ్డి, చేగూరి ప్రవీణ్ రెడ్డి, దయాకర్, గ్రామస్తులు బిజెపి బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్పల్లిలో 18 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం

**శాంతినికేతన్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ .**





**సికింద్రాబాద్ / కంటోన్మెంట్.జూన్.21 ( ప్రజా జ్యోతి ):**ఓల్డ్ బోయినపల్లి డివిజన్ ను రాబోయే రోజులలో మరింత అభివృద్ధి చేయడం తో పాటు ప్రధాన రహదారులలో రోడ్ విస్తరణ పనులు చేపట్టనున్నట్లు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తెలిపారు కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్ లోని శాంతినికేతన్ కాలనీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు సహకారం తో 18 లక్షలతో నూతనంగా భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులు చేపడుతున్నారు శనివారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గున్న స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ పనులను ప్రారంభించారు , ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ .. ఓల్డ్ బోయినపల్లి అభివృధే లక్షంగా నిధులు సమీకరిస్తున్నట్లు తెలిపారు అదేవిధముగా డివిజన్ లో ప్రజలు మౌలిక సదుపాయాల ఏర్పాటుకై ఎమ్మెల్యే సహకారం తో ముందుకు సాగుతున్నామని తెలిపారు , పూర్తి స్థాయిలో సీసీ రోడ్ల ఏర్పాటు , భూగర్భ డ్రైనేజీ ల నిర్మాణం విధి దీపాల ఏర్పాట్లతోపాటు సామాన్య ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తానని తెలిపారు , కార్యక్రమం లో వాటర్ వర్క్స్ మేనేజర్ తేజ ,సూపర్వైజర్ లక్ష్మణ్ యాదవ్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు కర్రె జంగయ్య ,జనరల్ సెక్రెటరీ హరినాథ్ కాలనీవాసులు ఉమ, పిట్ల రాజు ముదిరాజ్ ఎల్లయ్య, ప్రదీప్ ,శ్రీధర్ యాదవ్, నరసింహ, శీను, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# చేవెళ్లలో ఘనంగా యోగా దినోత్సవం

**విద్యార్థులు యోగాసనాలను అలవర్చుకోవాలి**

**చేవెళ్ల జూన్ 21(ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం మోడల్ స్కూల్, కేజీబీవీ, ప్రవేట్ పాఠశాలలు సత్య సాయి గ్రామర్ హై స్కూల్, సాయి చైతన్య హై స్కూల్, నవచైతన్య, సిల్వర్ డెల్ పాఠశాలలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు





మాట్లాడుతూ...విద్యార్థులకు యోగా గొప్పతనాన్ని వివరించారు.ధ్యాన సాధన చేస్తే ఏకాగ్రతతో పాటు చదువు, ఉద్యోగ జీవితంలో మెరుగైన ఫలితాలు ఇస్తుందన్నారు. విద్యార్థులతో ఆసనాలను వేయించి, వాటి యొక్క ప్రాముఖ్యతను, నిజ జీవితంలో వాటిని ఎలా అలవాటు చేసుకోవాలి అనే అంశాలను వివరించారు. నేటి ఆధునిక కాలంలో ఉరుకులు, పరుగుల జీవితంలో విద్యార్థులు అనేక రకాల ఒత్తిడిలకు గురౌతున్నారు. కనుక వాటన్నింటినీ



తగ్గించుకోవడానికి యోగాను నిజజీవితంలో అలవాటు చేసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు .ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్, చినప్పు రెడ్డి, నరసింహ రెడ్డి, చారి, శ్వేత రెడ్డి, పిడి ఆంజనేయులు, జగదీష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుంది

**టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్**

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 21(ప్రజా జ్యోతి)** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని,దీని ద్వారా ఎంతోమంది పేదలు ఆర్థికంగా ఉపశమనం పొందగలుగుతున్నారని, ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న సామాన్యులకు వైద్యభారం తగ్గుతుందని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ గారు పేర్కొన్నారు. వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు మధుయాష్కీ ని సంప్రదించగా స్పందించిన ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. సదరు సీఎం రిలీఫ్ ఫండ్



చెక్కులను వనస్థలిపురం లోని పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూపేదల పక్షమేనని వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంతోమంది సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఆర్థిక ఉపశమనం పొందగలుగుతున్నారని పేర్కొన్నారు.హయత్ నగర్ కు చెందిన కళ్లెం నరోత్తం రెడ్డి (రూ60,000) భూపేష్ గుప్తా నగర్ కు చెందిన కిరణ్ కుమార్ (రూ .60,000) హస్తినాపురం చెందిన



కొలువుల మల్లేష్ (రూ.60,000) లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నేలపాటి రామారావు, పాశం అశోక్ గౌడ్,బుడ్డ సత్యనారాయణ,కర్మాన్ఘాట్ హనుమాన్ దేవాలయ డైరెక్టర్లు కంచర్ల కవిత , ఓరుగంటి నరేష్, తోకటి కిరణ్, మైనారిటీ సెల్ ఎల్బీనగర్ అధ్యక్షుడు షేక్ షాకీర్, నాయకులు భీమిలి రామకృష్ణారెడ్డి, భాను, మణి శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**మొయినాబాద్: జూన్ 21 (ప్రజా జ్యోతి )** స్వరాష్ట్ర సాధనం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయులుతెలంగాణ సిద్ధాంతకర్త శ్రీ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి వర్ధంతి సందర్భంగా వారి స్మృతికివే మా ఘన నివాళులు మొయినాబాద్ మున్సిపల్, మండల ప్రధాన చౌరస్తాలో ఉన్న విగ్రహానికి నివాళ్ళులు అర్పిస్తున్న టీ పి సి సి సభ్యులు షాబాద్ దర్శన్ పి ఎ సి ఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, సర్దానగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ ముదిరాజ్ ,జిల్లా మత్స్యకారుల చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి, జిల్లా ఓబీసీ వైస్ చైర్మన్ రేనట్ల రాజుగౌడ్,మాజీ సర్పంచ్ రామకృష్ణ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రాజేష్ గౌడ్, మండల కిసాన్ సెల్ చైర్మన్ వెంకట్ రెడ్డి, యువజన అధ్యక్షులు విఘ్నేష్ రెడ్డి,గడ్డం వెంకట్ రెడ్డి, హనుమంత్ %ొ%యాదవ్, అశోక్ యాదవ్, రాఘవ రెడ్డి, విజయ్ రాజ్, బాస్కర్, చంద్రారెడ్డి, వినోద్, మహేందర్ రెడ్డి, ఫిరోజ్,యాదగిరి నరేష్,దేవ్,అజయ్ రెడ్డి,అమీద్,సదానందం గౌడ్, మల్లేష్ యాదవ్, శివ యాదవ్,

## యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి

**ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ**






**పరిగి, జూన్ 21 (ప్రజాజ్యోతి) :** మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ప్రతి ఒక్కరూ యోగ చేయాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూరు ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులందరికీ ఆరోగ్యం పైన యోగ పైన అవగాహన కల్పించారు. యోగా చేయడం ఆరోగ్యానికి ఎంతో అవసరమని మనిషి దగ్గర లక్షల రూపాయలు ఉన్న కోట్లు ఉన్నా అనారోగ్యం పాలై ఆస్పత్రిలో చేరితే అప్పుడు తెలుస్తుంది ఆరోగ్యం విలువ అని, మనిషి రుచి కోసం ఏది పడితే అది తినవద్దని ఆరోగ్యం కోసం మంచి నాణ్యతతో కూడిన పౌష్టికాహారం మాత్రమే తినవలెనని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఉపాధ్యాయులందరూ యోగా చేస్తూ విద్యార్థులందరికీ చేత యోగా చేయించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ కృష్ణయ్య , ఎం నర్సింలు, రాజు, కవిత, పంచాయితీ కార్యదర్శి, బాలకిషన్, అంగన్వాడి పద్మమ్మ, చంద్రకళ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం



**చేవెళ్ల జూన్ 21(ప్రజా జ్యోతి):** యువకుడు అదృశ్యమైన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది.. చేవెళ్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని సాయి నగర్ కాలనీకి చెందిన జస్వంత్ తండ్రి రాము శనివారం ఉదయం 9 గంటల నుండి కనిపించడం లేదని జస్వంత్ తల్లిదండ్రులు స్థానిక పీఎస్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఉద్యోగ విరమణ అనివార్యం



**యాలాల్ జూన్ 21 ప్రజా జ్యోతి:** ఉద్యోగ విరమణ అనివార్యమని, శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని హాజీపూర్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ అన్నారు. శనివారం తాండూరు పట్టణంలోని ఎస్ వి ఎస్ గార్డెన్లో అగ్గనూరు ఎంపీపీఎస్ ఎల్ ఎఫ్ ఎల్, హెచ్ ఎం మొగులయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమంలో వారు పాలుపంచుకొని హెచ్ఎం మొగులయ్యని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... గత 35 సంవత్సరాలుగా వివిధ శాఖలలో విధులు నిర్వహించిన ఉద్యోగులకు ఎన్ని రోజులు పనిచేసిన ఉద్యోగ విరమణ తప్పదని తెలిపారు. ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదని, శేష జీవితం ఆరోగ్యం పై శ్రద్ధ చూపుతూ కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.

## రూప్ ఖాన్ పెట్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**పరిగి, జూన్ 21 (ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బీజేపీ పరిగి మండల, రూరల్ అధ్యక్షురాలు నీరటి అనుసుయ శ్యామ్ ఆద్వర్యంలో శనివారం రూప్ ఖాన్ పెట్ గ్రామ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నీరటి అనసూయ శ్యామ్ మాట్లాడుతూ ప్రాచీన భారతీయ సంప్రదాయం ప్రపంచానికి అందించిన అమూల్యమైన బహుమతి యోగా అని ఇది శారీరక ఆరోగ్యానికే కాకుండా మానసిక శ్రేయస్సుకూ తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఖండ ప్రముక్ నల్ల ముసిలి నర్సింలు, ఇ.పాండు రంగం, ఏం.కృష్ణయ్య, జి.వెంకటయ్య, పి. నర్సింలు, చాకలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

### జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ కాలనీలోని సంక్షేమ సంఘం భవనం లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో వనస్థలిపురం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కసి రెడ్డి మరియు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరు కావడం జరిగింది.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీన ప్రతి సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నాం.

యోగాతో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని,యోగ అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకుని, మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి, వారిని నిరాశ, నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందనీ అన్నారు ఈ సందర్భంగా ప్రజలందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం రేపు ఇంపీరియల్ గార్డెన్స్



సికింద్రాబాద్ లో జరగబోయే సంకల్ప సభ కార్యక్రమా విజయవంతం చేయాలని సభ్యులకు ఆహ్వాన పత్రికలు అందజేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో జాగృతి అభ్యుదయ సంఘం అధ్యక్షులు భావన శ్రీనివాస్ తెలంగాణ ప్రభుత్వ ఆయుష్ శాఖ డా.రాధా ,రమేష్ ,యోగా శిక్షకుడు వాడపల్లి రాకేష్, ప్రెసిడెంట్ పి.సాంబశివరావు, హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ సిటిజన్ ఫోరం ప్రధాన కార్యదర్శి బసవయ్య,సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు కూర్మారావు గారు, జనరల్ సెక్రెటరీ బాల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్స్ గోపాల్ రెడ్డి, ఆంజనేయులు,ట్రెజరర్ రవికుమార్,స్పోర్ట్స్ సెక్రటరీ శ్రీధర్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ యాదయ్య,రవికుమార్,ఇప్ప నరసింహారెడ్డి,చందు,హరి గోపాల్,జనార్ధన్,విజయ్ ఫణి రాజు, జ్యోతి మరియు పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు చందు, శివ శంకర్ గౌడ్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ప్రేమ్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, బీజేవైఎం డివిజన్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, కార్యదర్శి వికాస్ మరియు తదితరులు ఉన్నారు.

## మహనీయునికి వందనం

### స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** హయత్ నగర్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కొండోజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త జాతిపిత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 14వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. హయత్ నగర్ లోని కుంట్లూరు రోడ్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి ఉద్యమం నుండి మలిదశ ఉద్యమం వరకు 60 సంవత్సరాలుగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన మహానుభావుడని అలాంటి వ్యక్తి అడుగుజాడల్లో తెలంగాణ యువత నడవాలని ఆయన కోరారు. కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో విశ్వకర్మ స్వర్ణకారులకు ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన న్యాయం జరగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాటి ఉద్యమం నుండి మలిదశ ఉద్యమం వరకు స్వర్ణకారుల పాత్ర ముఖ్యమైనదని ఆయనఅన్నారు. విశ్వకర్మ స్వర్ణకారులను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా, ప్రభుత్వాలు న్యాయం చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.స్వర్ణకారులకు వృత్తి పని లేక జీవనోపాధి కోల్పోతున్నామని స్వర్ణకారులను ప్రభుత్వాలు ఆర్థికంగా చేయూతనివ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి కమ్మదనం సంతోష్ చారి, కోశాధికారి చెన్నోజు కేశవాచారి, స్వర్ణకార సంఘ సభ్యులు, పెరికేటి నాగరాజు చారి, తుడిమిళ్ళ ప్రవీణ్ చారి, గుడికందుల బ్రహ్మాచారి, కొండోజు ప్రవీణ్ చారి, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం





**కోడంగల్ జూన్ 21 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ డీగ్రీ కళాశాల లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కళాశాల ఎన్. ఎస్. ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యోగా నిపుణులు శ్రీ ఫారూక్ అహ్మద్ హాజరై కళాశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులచే వివిధ ఆసనాలు వేయించి యోగా యొక్క ప్రాముఖ్యతను తెలియ చేసారు. ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యోగా అనునది శరీరం మరియు మనస్సుల కలయిక అని, ఇది అమూల్యమైన భారతీయ వారసత్వ విధానం అని, దీనిని నేడు ప్రపంచ దేశాలన్నీ అవలంభిస్తున్నాయని యోగా మరియు ప్రాణాయామం ద్వారా ప్రతి ఒక్కరూ తమ యొక్క ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని తెలిపారు. ఈ సందర్బంగా విద్యార్థులకు యోగాపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, ఐ. క్యూ. ఏ. సి. కోఆర్డినేటర్ టి. రాంబాబు, ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. ఇ. సోమ్లా, ఆర్. శ్రీనివాస్, భోధన మరియు భోధనేతర సిబ్బంది, ఎన్. ఎస్. ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# యోగాతో నిత్య యవ్వనం, సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

**సికింద్రాబాద్ / కంటోన్మెంట్.జూన్.21(ప్రజా జ్యోతి ):** యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం నిత్య యవ్వనం సాధ్యమనిసెయింట్ పీటర్స్ విద్యాలయాల అధిపతి అల్ఫోన్స్ రెడ్డి అన్నారు.అంతర్జాతీయ యోగ డే సందర్భంగా శనివారం బోయినపల్లి లోని సెయింట్ పీటర్స్ హై స్కూల్ ప్లే గ్రౌండ్ ప్రాంగణం లో పెద్ద ఎత్తున యోగ డే కార్యక్రమాన్ని నిర్వహించారు , ఈ కార్యక్రమానికి బోయినపల్లి ప్రాంతం లోని వివిధ కాలనీ వాసులు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై యోగ ఆసనాలు చేసారు, ఈ సందర్భంగా పాటశాల విద్యార్థులు చేసిన పిరమిడ్ విన్యాసాలు , సంగీత ఆలాపన అందరిని విశేషంగా ఆకర్షించింది . అనంతరం





సెయింట్ పీటర్స్ విద్యాలయాల అధిపతి అల్ఫోన్స్ రెడ్డి మాట్లాడుతూ.. ఆధునిక జీవన శైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నా రన్నారు. యోగ, ధ్యానం సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయొచ్చన్నారు. . రోజూ ఒక గంట సాధన చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. ప్రతీరోజు యోగా సాధన ద్వారా ఆరోగ్యం పొందడమే కాకుండా మానసిక ఆనందం పొందవచ్చని తెలిపారు , యోగ చేయడం తో నిత్య యవ్వనం సాధ్యమని అన్నారు , యోగా ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలని అన్నారు , యోగ డే లో వందల సంఖ్యలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని సాధన చేయడం సంతోషకరమని అన్నారు . కార్యక్రమంలో మెప్మా , సిబ్బంది, ఆయుష్ సిబ్బంది, యోగ శిక్షకులు ప్రిన్సిపాల్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి వర్గం లో అవకాశం కల్పించండి

### ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గేతో పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్



**పరిగి, జూన్ 21 (ప్రజాజ్యోతి) :** ఢిల్లీ పర్యటనలో ఉన్నా డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి శనివారం వఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఈసారి తనకు అవకాశం కల్పించాలని వినతిపత్రం అందచేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014 నుండి జరిగిన 3 శాసనసభ ఎన్నికలలో రెండుసార్లు గెలిచి సిఎల్పి సెక్రటరీగా పని చేశానని అదేవిధంగా రెండు పర్యాయాలుగా జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతు పార్టీ పటిష్టతకు పనిచేసి జిల్లాలోని అన్ని ఎమ్మెల్యే స్థానాలు గెలుపుటకు కృషి చేశానని ఖర్గే కు తెలియచేశారు. 2017 నుండి లో తెలంగాణ రాష్ట్ర శక్తి కన్వీనర్ గా రాష్ట్రంలో పార్టీ పటిష్టతకు పనిచేశానని, 2014లో ఎమ్మెల్యేగా గెలిచినతర్వాత ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పార్టీ మారకుండా ఉన్న ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యేగా కొనసాగానని ఖర్గే కు గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉమ్మడి రంగారెడ్డి అలాగే హైదరాబాద్ జిల్లాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించి తనకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ఏఐసిసి అధ్యక్షులను కోరినట్టు ఎమ్మెల్యే టిఆర్ఆర్ తెలిపారు

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను కలిసిన ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల జూన్ 21(ప్రజా జ్యోతి):** ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా అట్లూరి లక్ష్మణ్ కుమార్ సెక్రటేరియట్ లో శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. పదవీ బాధ్యత స్వీకరణ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన పట్టించుకోరా

### అధికారుల తీరుపై మండిపడిన

### దళితులకు న్యాయం చేయండి

### తాహశీల్దార్ కు వినతి పత్రం సమర్పించిన ప్రజా సంఘాల నాయకులు



**తాండూర్ జూన్ 21ప్రజా జ్యోతి :** కులం పేరుతో దూషించడం అవమానించడం వంటివి తాండూరు ప్రాంతంలో రోజు రోజుకు పెరిగిపోతున్నాయని సిఐటియు, ప్రజా సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు ఆందోళన వ్యక్తపరిచారు. దీంతో శనివారం రోజు తాండూర్ తాహశీల్దార్ తారా సింగ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు బుగ్గప్ప మాట్లాడుతూ తాండూరు మండలం చేనిగేష్ పూర్ గ్రామంలో ఎస్టి ఎరుకల కులానికి చెందిన శారద, బస్వరాజ్, లక్ష్మి కుటుంబం పైన దాడి చేస్తూ దౌర్జనంగా కులం పేరుతో దూషించి రోడ్డుపై వెళ్లకుండా అడ్డుకొని మహిళలని చూడకుండా అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తుల పైన తాండూర్ పోలీస్ అధికారులు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారని గుర్తు చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ల స్వంత జిల్లాలలో ఎస్సీ, ఎస్టీలను కులం పేరుతో దూషించి దాడులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని చెప్పారు. అట్టి వ్యక్తుల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తాండూర్ మండల నాయకులు కృష్ణ, అశోక్, నవీన్,చంద్రప్ప,సాయిలు బాధితులు శారద,బస్వరాజ్ లక్ష్మి, కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఆకట్టుకున్న రెసోనెన్స్ విద్యార్థులు

### ఇషా ఫౌండేషన్ మార్గదర్శనంలో..





**శేరిలింగంపల్లి,జూన్ 21 (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇషా ఫౌండేషన్ మార్గదర్శనంలో రెసోనెన్స్ పటాన్చెరు గురుకుల క్యాంపస్‌లో విద్యార్థులు యోగా చేశారు. ఇషా ఫౌండేషన్‌కు చెందిన యోగా శిక్షకులు హర్షప్రియ, సంకేత్ దాత్ల, రవిచంద్ర నేతృత్వం వహించారు. శారీరక ఆసనాలు, శ్వాస ప్రక్రియ ద్వారా మానసిక ప్రశాంతత, అంతర్గత బలాన్ని పెంపొందించే దిశగా మార్గనిర్దేశం చేశారు.ఈ సందర్భంగా రెసోనెన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫణి మోహన్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో పిల్లలు యోగా అభ్యసిస్తే మానసిక ఆరోగ్యం రెట్టింపు అవుతుందన్నారు. ప్రాచీన భారతీయ యోగాను పిల్లలు ఆచరిస్తుండడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా ఇషా ఫౌండేషన్ సీనియర్ యోగా గురువు హర్షప్రియ మాట్లాడుతూ అందరూ ప్రతి రోజూ యోగా సాధన చేయాలన్నారు. దీనిని ఒక శక్తివంతమైన అలవాటుగా చేసుకోవాలన్నారు. ఇది మానసిక ఆరోగ్యం, భావోద్వేగ సమతుల్యత, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందన్నారు. ఇది విద్య, వ్యక్తిగత విజయానికి అత్యంత అవసరమైన మూలాలు అన్నారు. ఈ కార్యక్రమంలో 1500 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యమైన జీవనశైలిని పెంపొందించేది యోగా

**బిజెపి రాష్ట్ర నాయకులు కొప్పు భాష**

**దేశం ప్రపంచానికి ఇచ్చిన బహుమతి యోగ**

**మండల బిజెపి అధ్యక్షులు విజయ్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం**



**యాచారం, జూన్ 21 (ప్రజాజ్యోతి):** 11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు యోగాను నిర్వహించారు. గురువు కొండాపురం వెంకటేష్ యోగ ఆవశ్యకతను వివరించడంతోపాటు నాయకులచే యోగాసనాలు ప్రదర్శింపజేశారు. పాల్గొన్న రాష్ట్ర నాయకులు కొప్పు బాష, మర్రిపల్లి అంజయ్య యాదవ్ మాట్లాడారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందింప చేసేది యోగ అన్నారు. దేశం ప్రపంచానికి యోగాను బహుమతిగా ఇచ్చిందని అన్నారు. 2014 జూన్ 21న యుఎన్ఓ.. యోగను అంతర్జాతీయ దినోత్సవంగా నిర్వహించాలని దీంతో 193 దేశాలకు పైగా జరుపుకుంటున్నాయని అన్నారు. ఇది కేవలం ప్రధాని నరేంద్ర మోడీ వాళ్లనే సాధ్యమైందని అన్నారు. రోజు యోగ సాధనతో శారీరక, మానసిక సమస్యలు ఉత్పన్నం కాకుండా ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు.

జిల్లా కార్యదర్శి దేరంగుల రాజు, బిజెపి మాజి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జంగయ్య గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, యువమోర్చ రాష్ట్ర నాయకులు పగడాల శ్రీశైలం ,బీజేవైఎం జిల్లా నాయకులు గోరిగే బీరప్ప, దొంతగోని నరేందర్ గౌడ్, మేకం ఐలేష్, యువమోర్చ అసెంబ్లీ కన్వీనర్ వన్నవడా రవీందర్ రెడ్డి, పత్తి రాజు, నడుకుడి కృష్ణ, మాధం జంగయ్య, కొండాపురం నాగరాజు అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబరాబాద్‌లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

**యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించిన సైబరాబాద్ పోలీసులు**





**శేరిలింగంపల్లి,జూన్ 21(ప్రజాజ్యోతి):** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ది హాట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాలో పోలీసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉదయం 6:30 గంటలకు ప్రారంభమైన యోగాలో 350 మంది పోలీసు సిబ్బంది హాజరయ్యారు. యోగా సెషన్‌లో శ్వాస సంబంధిత వ్యాయామాలు, ధ్యానం, వివిధ ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ జాయింట్ సీపీ డా. గజరావు భూపాల్, ఐపీఎస్, మాట్లాడుతూ...ఈ సంవత్సరం యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్' అనే థీమ్‌తో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్,ఎడిసిపి షమీర్,ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్లు శ్రీనివాసన్,వెంకట్,శ్వేత,శ్రవణ్, హెూంగార్డుల ఇన్‌ఛార్జ్ ఏసీపీ ఇంద్రవర్ధన్, సిఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఏసీపీ అరుణ్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు లవకుమార్,నాగరాజు రెడ్డి,వీరలింగం,హిమాకర్, జంగయ్య, ప్రసాంత్ బాబు తదితర పోలీసులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ వర్ధంతి ఘనంగా నిర్వహించిన కొమిరిశెట్టి సాయిబాబా



**శేరిలింగంపల్లి,జూన్ 21 (ప్రజాజ్యోతి):** ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమనీ తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిన మహాజ్ఞాని, తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి ఘనంగా నిర్వహించిన మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. ఈ సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందుశనివారం ఘన నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. కార్యక్రమంలో అంజమ్మ,మాధవి, దార్గుపల్లి నరేష్,నారాయణ, రమేష్ గౌడ్, నరేష్ సింగ్,అలీం, తాహెర్, బురాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

**నివాళులర్పించిన అశ్వంత్ కుమార్**



**కూకట్ పల్లి, జూన్ 21 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా శనివారం తెలంగాణ ఉద్యమకారులు మాచర్ల భద్రయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వీ స్టేట్ జనరల్ సెక్రటరీ అశ్వంత్ కుమార్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య కార్యకర్తలు పర్వత సతీష్ కుమార్, అనిల్ కుమార్, లక్ష్మణ్, నర్సింగ్, జోగు కిరణ్, ప్రసాద్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయ శంకర్ సేవలు మరువలేనివి



**సికింద్రాబాద్ / కంటోన్మెంట్.జూన్.21 ( ప్రజా జ్యోతి ):** ప్రొఫెసర్ జయ శంకర్ సేవలు మరువలేనివి అని ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్ కాంగ్రెస్ నాయకుడు దండుగుల యాదగిరి అన్నారు . ప్రొఫెసర్ జయ శంకర్ వర్ధంతి వేడుకలను పురస్కరించికుని ఓల్డ్ బోయినపల్లి లోని హస్మత్ పెట్ జయ శంకర్ నగర్ లో అయన విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గున్న దండుగుల యాదగిరి ప్రొఫెసర్ జయ శంకర్ విగ్రహానికి పులా మాలలు వేసి నివాళు అర్పించారు .ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ .. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రసాధనలో జయశంకర్ పాత్ర ఎనలేనిదని కొనియాడారు. తెలంగాణకు నీళ్లు, నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నాటి నుంచి లెక్కలతో సహా వివరించి ప్రజలు, మేధావులు, విద్యావంతులను చైతన్యం చేసిన నిరంతర తపస్వి అని కొనియాడారు. కార్యక్రమంలో సందీప్ , మహేష్ , రాజు , కానక రాజు , ఫీరోజ్ రజినీకాంత్ , అర్జున్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రం లో యోగ డే ..





**సికింద్రాబాద్ / కంటోన్మెంట్.జూన్.21 ( ప్రజా జ్యోతి )** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తిరుమలగిరి మండలం బోయినపల్లి లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాటశాలలో గల అంగన్వాడి కేంద్రం లో శనివారం యోగా డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ పావని చిన్నారులకు యోగా చేయడం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ వారి తో యోగ చేయించారు . . బడిబాట కార్యక్రమంలో భాగంగా నూతనంగా అంగన్వాడి స్కూల్ కి వస్తున్న విద్యార్థులకు సంప్రదాయ పద్దతిలో నుదుటన కుంకుమ బొట్టు పెట్టి స్కూల్ కి స్వాగతం పలుకుతూ మన దేశ సంస్కృతి సంప్రదాయాలను చిన్న తనం నుండే విద్యార్థులకు పావని తెలియజేస్తుండటం పట్ల పలువురు ఆమెను ప్రశంశిస్తున్నారు

# ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సరూర్ నగర్ ప్రియదర్శిని పార్క్ మరియు వనస్థలిపురం రైతు బజార్ వెనుక ఉన్న బాంబు ట్రీ పార్క్ నందు పలు యోగాసనాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మనిషి శరీరాన్ని రోగాలకు దూరం చేసేది యోగ. మానసిక,శారీరక పటిష్టత యోగాతో సాధ్యం అని తెలిపారు. మనకున్న సమయంలో ప్రతిరోజూ కొంత సమయం యోగకు కేటాయించుకొని,మానసిక ఒత్తిడిని తగ్గించుకొని ఆరోగ్యవంతమైన జీవితం అనుభవించాలని కోరారు. చిన్న,పెద్ద,ప్రతి ఒక్కరూ పలు యోగ ఆసనాలు చేయడం వల్ల మన శరీరానికి శక్తి రావడమే కాకుండా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది తెలిపారు. అలాగే కొద్దిసేపు ఎండలో నిల్చుంటే "విటమిన్ డి" కూడా సంవృద్ధిగా లభిస్తుంది అని తెలిపారు. యోగా ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యం సంరక్షణ మరియు ఏకాగ్రత పెరిగేకొద్ది ఎక్కువ జ్ఞానాన్ని ఆర్జించవచ్చని అది మనస్సును,ఆత్మను,శరీరాన్ని ఏకం చేసే మహోన్నతన సాధనం అని అందరూ ప్రతి రోజు ఈ యొక్క యోగా ఆసనాలు అలవాటు చేసుకోవాలని అన్నారు. ప్రపంచ వైద్య శాస్త్రం కన్నా మన భారతీయ యోగ చాలా గొప్పది. ప్రతిరోజూ యోగ చేద్దాం. ఆరోగ్యవంతులుగా ఉందాం. ఇట్టి కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా. రాజశేఖర్ రెడ్డి, చింతల రవికుమార్,శ్రీశైలం యాదవ్,వరప్రసాద్ రెడ్డి,భాస్కర్ గంగపుత్ర,తిలక్ రావు,రాకేష్,అశోక్,శ్రీధర్,రవి,శివ శంకర్,మిట్ట రామ్మోహన్,సత్తిరెడ్డి మరియు యోగ గురువులు ప్రభాకర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యువ దినోత్సవ సందర్భంగా జెడ్పిహెచ్ఎస్ సూరారం కాలనీ నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం



**కుత్బుల్లాపూర్ జూన్ 21(ప్రజా జ్యోతి)** శిక్షకులు పండిట్ రవిశంకర్ శిష్యులు వెంకటేష్ వివిధ ఆసనాలను బస్త్రిక కపాల్ పాతి అన్ లో మీలోమా సూర్య నమస్కారాలు త్రికోణాసన్ తడాసన్ వృక్షాసన్ రకరకాలసనాలను విద్యార్థులకు వివరించారు యోగా ద్వారా ఈ కవిత సాధించవచ్చు వివిధ రోగాలను తగ్గించుకోవచ్చు మరియు ధ్యానం ద్వారా చదువుకున్న విషయాలు ఎక్కువ గుర్తు ఉండడానికి అవకాశం ఉంటుందని వివరించారు యోగ ద్వారా వైద్యానికి నయంకాని రోగాలు కూడా నయమవుతాని వివరించారు ఈ కార్యక్రమంలో శ్రీ కుల రవీందర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని చెట్లు పెంచి ప్లాస్టిక్కు నిషేధించాలని సూచించారు

## నాలెడ్జ్ ఐకాన్ స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు



**కుత్బుల్లాపూర్ జూన్ 21(ప్రజా జ్యోతి)** ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొని యోగా ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమం ఉదయం శాంతమైన వాతావరణంలో ప్రారంభమైంది. యోగా గురువుల నేతృత్వంలో విద్యార్థులు మరియు సిబ్బంది తాడాసన, వృక్షాసన, భుజంగాసన, ప్రాణాయామ వంటి యోగా ఆసనాలు అభ్యసించారు. ప్రిన్సిపాల్ ఈ సందర్భంలో మాట్లాడుతూ యోగాను ప్రతి ఒక్కరు రోజువారీ జీవితం లో భాగం చేసుకోవాలి. ఇది మన శరీరానికి ఆరోగ్యం, మనసుకు శాంతిని ఇస్తుంది. విద్యార్థులలో క్రమశిక్షణ, ఏకాగ్రత పెంపొందించేందుకు యోగా ఎంతో ఉపయోగకరం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం యోగా ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేసింది. చివర్లో అందరూ యోగా ను జీవితంలో భాగంగా మార్చుకుంటామని ప్రమాణం చేశారు.

## గాజులరామారంలో గోకుల్ చాయ్ పాయింట్ ఘనంగా ప్రారంభోత్సవం





**కుత్బుల్లాపూర్, 21జూన్ ( ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో నూతనంగా గోకుల్ చాయ్ పాయింట్ ప్రారంభోత్సవం జరిగింది, ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎక్స్ కార్పొరేటర్ పాలకృష్ణ, 125 డివిజన్ కార్పొరేటర్ శేషగిరిరావు, టిఆర్ఎస్ లీడర్ కస్తూరి బాలరాజు, టిఆర్ఎస్ లీడర్ శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ స్టేట్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అంజలి యాదవ్, మరియు కుత్బుల్లాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర యాదవ్ సంగం వైస్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, కుత్బుల్లాపూర్ కాంటెస్ట్ ఎమ్మెల్యే కాండేట్ ముత్యపాగ శివకుమార్, 125 డివిజన్ యూత్ ప్రెసిడెంట్ తెలంగాణ సాయి, జర్నలిస్ట్ ఎల్లంపల్లి నర్సింలు, వాసాల. బాలరాజ్ భారత్ న్యూస్ నాగుల సాయిరాజ్ , మరియు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రొఫెసర్ జయ శంకర్ వర్ధంతి వేడుకలు



**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ జూన్ .21 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ భావ జాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రొఫెసర్ జయశంకర్ సేవలు తెలంగాణ ప్రజలు మరువలేనివి అని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి అన్నారు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను శనివారం బోయినపల్లి జయనగర్ కాలనీ లోని ఆటో స్టాండ్ వద్ద యూనియన్ నాయకుడు ఓం ప్రకాష్ యాదవ్ శ్రీనివాస్ ల ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గున్న జక్కుల మహేశ్వర్ రెడ్డి అయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ .. మలి దశ ఉద్యమానికి దిక్సూచిగా తెలంగాణ జన హృదయాల్లో నిలిచిన ఆయన రాష్ట్ర సాధనకు కోసం చేసిన త్యాగం మరువలేనిది అని రాష్ట్ర ఏర్పాటులో జయశంకర్ సార్ పాత్ర చాలా కీలకమన్నారు. కార్యక్రమం లో %దీ%.శ్రీనివాస్ శ్రీనివాస్ ముదిరాజ్ మధు శ్రీధర్ నరేందర్ మోహన్ విజయ్ తదితరులు పాల్గున్నారు .

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో 23వ డివిజన్లో రోడ్డు ప్రారంభం



**కుత్బుల్లాపూర్ జూన్ 21(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ 23వ డివిజన్ శ్రీ లక్ష్మి లేఔట్ పరిధిలో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి మున్సిపల్ కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 25,00,000 రూ మంజూరు చేయించి రోడ్డు ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, న్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోచంపల్లి రమేష్బాబు, మందలపు రమేష్ బాబు, బండ్ల విజయ్ కుమార్, గోలి శ్రీనివాస్, మురళీకృష్ణ, నాగరాజు, విజయలక్ష్మి, రాణి, అనుపమ, మధు, వాసు, రమణ, మురళి, మహేష్, మందలపు శ్రీహరి, వెంకట్, ప్రవీణ్, సతీష్, సందీప్, నాని, హరిబాబు, వెంకటేశ్వరులు, బొడ్డు విజయ్, రమ, నవ్య, సరితారెడ్డి మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.